


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ
## శుభాకాంక్షలు



శుక్రవారం 8 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 262 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం



## పాలకులం కాదు..సేవకులం





-ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్
-ప్రజలిచ్చిన అవకాశాన్ని గౌరవంగా, బాధ్యతగా భావిస్తాం.. అభివృద్ధిని రాష్ట్రమంతటా విస్తరిస్తాం
-దశాబ్ద పాలనలో ప్రజాస్వామ్యం హత్యకు గురైంది.. బాధలు వినే సర్కారు లేక ప్రజానీకం మౌనం
-ప్రగతిభవన్ కంచెలను బద్దలు కొట్టించినం.. ప్రజాదర్బార్‌లో ఎవరైనా వచ్చి బాధలు చెప్పుకోవచ్చు రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులకు న్యాయం
-మీ ఆకాంక్షలు ప్రభుత్వంతో పంచుకోండి..
-వేల మంది అభిమానుల సమక్షంలో సోనియా సాక్షిగా రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)
ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పదేళ్ల తర్వాత తెలంగాణలో కొలువుదీరింది! ఆ పార్టీ అగ్ర నేతలు సోనియా, రాహుల్ ప్రియాంక గాంధీ, ఖర్గే తదితరుల సమక్షంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు! ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్కతోపాటు మరో పదిమంది మంత్రులుగా ప్రమాణం స్వీకరించారు. అనంతరం.. సీఎం రేవంత్ సచివాలయానికి చేరుకున్నారు! కొద్దిరోజుల కిందట సెక్రటేరియట్‌లోకి వెళదామని ప్రయత్నించి అరెస్టైన ఆయన.. ఇప్పుడు సీఎం హోదాలో రాచమర్యాదలు అందుకున్నారు. అక్కడే క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య బీమాను రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్తు సంస్థలు రూ.85 వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయని నివేదించడంతో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నష్టాలను, వాస్తవ పరిస్థితులను దాచిపెట్టి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కోతలు, సంక్షోభం అంటూ కుట్రలు చేస్తున్నారని మంత్రివర్గం అభిప్రాయపడింది. అప్పట్లో పని చేసిన అధికారుల నోటి నుంచే

---

## 9న అసెంబ్లీ సమావేశం..

అదేరోజు ఎమ్మెల్యేల ప్రమాణం..
స్పీకర్ ఎన్నిక : మంత్రి శ్రీధర్‌బాబు



లోక్‌సభ ఎన్నికలకు.. ఓటర్ల జాబితా
## సవరణకు షెడ్యూల్



# రేపటి నుంచి మహిళలకు బస్సు ఫ్రీ

రాష్ట్ర క్యాబినెట్ తొలి సమావేశంలో నిర్ణయం
మార్గదర్శకాలపై అధికారులతో నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ
ఆధార్‌కార్డు ప్రామాణికం.. జీరో టికెట్ జారీ
ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అధికారుల అధ్యయనం



హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)
మహిళలకు టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. శనివారం నుంచి ఈ సదుపాయం అందుబాటులోకి రానున్నది. బస్సుల్లో ఆధార్ కార్డును చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సమావేశానంతరం తుది మార్గదర్శకాలు ఖరారు కానున్నాయి. ఈ పథకం అమలుపై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తమిళనాడు, కర్ణాటకలో టీఎస్‌ఆర్టీసీ ఐదుగురు అధికారుల బృందం పర్యటించింది.

## తెలంగాణ ఆర్థికంపై శ్వేతపత్రమిస్తం



త్వరలో ప్రకటిస్తామన్న మంత్రి శ్రీధర్‌బాబు
9వ తేదీ నుంచి కాంగ్రెస్ రెండు గ్యారెంటీల అమలు
అదేరోజునుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు
200 యూనిట్ల ఫ్రీ కరెంటుకు క్యాబినెట్ ఆమోదం
9న అసెంబ్లీ సమావేశం, ఎమ్మెల్యేల ప్రమాణం
నేడు విద్యుత్తు, ఆర్టీసీ, ఆరోగ్యశ్రీపై సీఎం సమీక్ష
క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన దుద్దిళ్ల, పొన్నం

హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)
రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గురువారం సచివాలయంలో తొలి క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సందర్భంగా చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. 2014 నుంచి 2023 డిసెంబర్ 7 వరకు అన్ని శాఖల్లో చేసిన ఖర్చు, వాటివల్ల ఏ మేరకు ప్రయోజనం కలిగిందో ప్రజలకు శ్వేతపత్రం ద్వారా వివరిస్తామని చెప్పారు.

ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్
## తొలి సంతకం



## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి

సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రి



# కొలువు దీరిన ప్రజా ప్రభుత్వం

వాస్తవాలను చెప్పించాలని నిర్ణయించింది. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు రాజీనామాను ఆమోదించరాదని, శుక్రవారం జరిగే సమావేశానికి ఆయనను పిలిపించాలని నిర్దేశించింది. అలాగే, తొమ్మిదిన్నరేళ్ల ఆర్థిక పరిస్థితిపైనా శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయించింది!!

హైదరాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నో పోరాటాలు, త్యాగాలతో, ఎన్నో ఆలోచనలు, ఆకాంక్షల మధ్య ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం దశాబ్దకాలంగా హత్యకు గురైందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మానవ హక్కులకు భంగం కలిగిందని, ప్రజలకు తమ బాధలు చెప్పుకునే అవకాశమే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి బాధలు వినే ఉద్దేశం ప్రభుత్వం తరుపున ఎవరికీ లేకపోవడంతో దశాబ్దకాలంగా తెలంగాణ ప్రజానీకం మౌనం వహించిందన్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు, రైతాంగం, విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల ఆకాంక్షలను నెరవేర్చటానికి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని రేవంత్ ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గం తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం కలుగజేసే బాధ్యతను తీసుకుంటుందన్నారు. తెలంగాణ నలుమూలలా సమానమైన అభివృద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. తాము పాలకులం కాదని, ప్రజల సేవకులమని ప్రకటించారు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన అవకాశాన్ని గౌరవంగా భావిస్తామని, బాధ్యతగా తీసుకుంటామని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తామని రేవంత్ చెప్పారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, నాలుగు కోట్ల మంది ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా, సామాజిక న్యాయం జరిగేలా, పేదవాళ్లకు, నిస్సహాయులకు సహాయకారిగా ఉంటూ సేవ చేస్తామని ప్రకటించారు. “మాకు ఎవరూ లేరని, ఏ దిక్కూ లేదని ఆందోళన చెందే నిస్సహాయ పరిస్థితులు ఎవరికీ రానీయకుండా... మీ సోదరుడిగా, మీ బిడ్డగా... మీ బాధ్యతలను నేను నిర్వహిస్తా!” అని రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రం నలుమూలలా సమానమైన అభివృద్ధి చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రకటించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే సమాంతరంగా బేగంపేటలో కేసీయార్ గడీ ప్రగతిభవన్ చుట్టూ నిర్మించుకున్న ఇనుప కంచెలను బద్దలు కొట్టించామని రేవంత్ చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాట ఇస్తున్నానని, తెలంగాణ కుటుంబం ఎప్పుడైనా నిరభ్యంతరంగా ప్రగతి భవన్‌లోకి ప్రవేశించవచ్చని, ఆలోచనలను, ఆకాంక్షలను ప్రభుత్వంతో పంచుకోవచ్చని చెప్పారు. తమ ప్రభుత్వంలో ప్రజలు కూడా భాగస్వాములేనన్నారు. “ప్రజల ఆలోచనలకు అభివృద్ధిని మిళితం చేసి, సంక్షేమ రాజ్యంగా, అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యతను మీ అభిమాన నాయకుడిగా... మీ రేవంతన్నగా నేను తీసుకుంటా!” అని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటలకే జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో తొలి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ప్రకటించారు. అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హక్కులను కాపాడుతూ... రాష్ట్రమంతటా అభివృద్ధిని విస్తరిస్తూ, శాంతి భద్రతలను కాపాడుతూ, తెలంగాణను ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచ దేశాలతో పోటీ పడేలా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. సోనియా ఉక్కు సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ సమి?ధగా మారి, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియా అండతో, ఖర్గే నేతృత్వంలో... రాహుల్‌గాంధీ సూచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నో త్యాగాలు చేసి, రక్తాన్ని చెమటగా మార్చి... భుజాలు కాయలుకాసేలా పార్టీ జెండాను మోసి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి లక్షల మంది కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. పదేళ్లు జెండా దింపకుండా కష్టాల మధ్య నడిచిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానన్నారు. తెలంగాణకు పట్టిన చీడ, పీడ నుంచి విముక్తి కలిగించారని వారిని కొనియాడారు.

## 9న అసెంబ్లీ సమావేశం..

**హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)**

కొత్తగా కొలువుదీరిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం సెక్రటేరియట్‌లో భేటీ అయ్యింది. సమావేశానికి మంత్రులతో పాటు సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేబినెట్ ఆరు గ్యారంటీలపై చర్చించింది. అనంతరం కేబినెట్‌లో చర్చించిన అంశాలను మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలు, ప్రజా సమస్యలపై భేటీలో సుదీర్ఘంగా చర్చించామన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై ప్రజలకు తెలియజేయాలని, అన్ని అంశాలను తెలియజేయాలని అధికారులను కోరామన్నారు. 2014-2023 డిసెంబర్ 7 వరకు ఆర్థిక వ్యవహారాలు, అన్ని విభాగాలకు సంబంధించి ఖర్చుల వివరాలు ప్రజలకు తెలియాలన్నారు. అలాగే సభలో రెండు ప్రధాన గ్యారంటీలు అమలు చేయాలని నిర్ణయించామన్నారు. రెండు ప్రధాన గ్యారంటీలపై ఆయా విభాగాల అధికారులతో రేపు సీఎం సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ నెల 9న రెండు గ్యారంటీలను అమలులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సోనియా పుట్టిన రోజు నుంచే రెండు గ్యారంటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రేపు విద్యుత్ శాఖ అధికారులతో సీఎం సమీక్ష చేస్తారని, రైతులకు 24గంటల కరెంటుతో పాటు గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుపై చర్చిస్తామన్నారు. ఈ నెల 9న అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశామని, ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారంతో పాటు స్పీకర్ ఎన్నిక ఉంటుందన్నారు. ఎల్లుండి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు గ్యారంటీని సైతం అదే రోజు నుంచి అమలు చేయనున్నట్లు చెప్పారు. మార్పును కోరుకునే వారికి రాబోయే ఐదేళ్లలో మార్పును చూపిస్తామన్నారు. మహిళలు 9వ తేదీ నుంచి ఆధార్ లేదా ఏదేని గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఎస్ శాంతికుమారి ప్రారంభిస్తారన్నారు.

# రేపటి నుంచి మహిళలకు బస్సు ఫ్రీ

ఆ రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణం ఏయే క్యాటగిరీ బస్సుల్లో అమలు చేస్తే ఎంత భారం పడనున్నదనే దానిపై అధ్యయనం చేసింది. కర్ణాటకలో ఈ పథకం కోసం ఎంత ఖర్చు అవుతున్నది? దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎలా సర్దుబాటు చేస్తున్నది? వంటి విషయాలను పరిశీలించి నివేదికను సిద్ధం చేసినట్టు సమాచారం. ఆ నివేదికను సీఎంకు శుక్రవారం అందజేసే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

ఏటా 3-4 వేల కోట్ల భారం

తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చింది. దీన్నిబట్టి కర్ణాటక మాడల్‌నే ఇక్కడా అమలు చేయాల్సి ఉన్నది. కర్ణాటక తరహాలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తే ఏడాదికి రూ.2,200 కోట్లు, పల్లెవెలుగు బస్సులకే పరిమితం చేస్తే ఏటా రూ.750 కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని అన్ని బస్సుల్లో అమలు చేస్తామని చెప్పడంతో ఈ ఖర్చు రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేయటం వల్ల ఆ రూపంలో ఆర్టీసీ కోల్పోయే టికెట్ ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ఈ పథకాన్ని అమలు చేస్తే ప్రతి నెల ప్రభుత్వం ఆర్టీసీకి రూ.450 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది.

తమిళనాడులో పింక్ బస్సులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని దక్షిణాదిలో తొలుత తమిళనాడు ప్రారంభించింది. అయితే కేవలం నగర, పట్టణ ప్రాంతాల్లో తిరిగే సిటీ ఆర్డినరీ బస్సుల్లోనే ఈ వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా గులాబీ రంగులో ఉండే బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ రంగు బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది.

జీరో టికెట్ అమలు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అకడ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే అమల్లోకి తీసుకొచ్చింది. అక్కడ రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. ప్రస్తుతం అక్కడ మహిళలకు జీరో టికెట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అంటే.. రూ.సున్నా ఉండే జీరో టికెట్‌ను జారీ చేస్తున్నారు. దీని ద్వారా ఎంతమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నది లెకిస్తారు. అలా రోజుకు ఎన్ని టికెట్లు జారీ అయ్యాయో నమోదు చేసి నెలవారీగా లెకిస్తారు. ఇకడ అదే పద్ధతిని అమలుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఇందుకోసం ప్రస్తుతం టికెట్ మిషన్లలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాల్సి ఉంటుందని, దాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కనీసం రెండు వారాల సమయం పట్టే అవకాశం ఉన్నదని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం..తనకు విశ్వాసపాత్రులుగా ఉండే అధికారుల బృందాన్ని ఏర్పాటుచేసుకొనే పనిని ప్రారంభించింది. అందులోభాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రిన్సిపల్ సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారి వీ శేషాద్రిని, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఏడీజీ శివధర్‌రెడ్డిని ఎంపికచేసినట్టు తెలిసింది. ఈ మేరకు నేడో, రేపో ఉత్తర్వులు వెలువడనున్నాయి. 1994 బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి.. గతంలో నల్లగొం డ, నెల్లూరు, గుంటూరులో ఎస్పీగా పనిచేశారు.

డిప్యూ టీ కమిషనర్‌గా, ఏసీబీ డైరెక్టర్‌గా, డీఐజీ హోదాలో పనిచేశారు. శివధర్‌రెడ్డి ప్రస్తుతం రెల్వేస్ అండ్ రోడ్ సేఫ్టీ అదనపు డీజీగా పనిచేస్తున్నారు. ‘ఓటుకు నోటు కేసు’ను సమర్థంగా డీల్ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డిని నియమించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల పని ప్రతిపక్షాలపైనే కాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అంతర్గత పార్టీ కార్యకలాపాలపై నిఘా ఉంచాలి కాబట్టి.. ఆ పనికి సమర్థుడైన అధికారిని ఎన్నుకున్నారని సమాచారం.

అందరి దృష్టి.. అధికారుల ‘టీం’ పైనే

కొత్త ప్రభుత్వంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల కూర్పు ఎలా ఉండబోతున్నదన్న దానిపై ఆసక్తి నెలకొంది. కీలకమైన ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎవరు చేరనున్నారు? జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతోపాటు.. ఆయా శాఖలకు కార్యదర్శులుగా, ముఖ్య కార్యదర్శులుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ఎవరికి అవకాశం దక్కుతుందనే చర్చ, ఆసక్తి అన్ని వర్గాల్లోనూ మొదలయ్యింది.

ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కీలకమైన పదవుల కోసం తమ ప్రయత్నాలను మొదలు పెట్టినట్టు సమాచారం. కొత్త మంత్రిమండలి కూడా ఏర్పడిన నేపథ్యంలో ఆయా మంత్రివర్గ శాఖలకు ప్రిన్సిపల్ సెక్రటరీలుగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదవులు పొందేందుకు తమకున్న మార్గాల ద్వారా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. జిల్లాల్లో కలెక్టర్లుగా, ఎస్పీలుగా, పోలీసు కమిషనర్లుగా కొత్త ప్రభుత్వం తమ టీమ్‌లను నియమించే అవకాశం ఉండటంతో.. పలువురు జూనియర్ అధికారులు, తమ సీనియర్ల ద్వారా, తమకు తెలిసినవారి ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు తెలుస్తున్నది.

సీఎస్, డీజీపీల మార్పుపై చర్చ..

రాష్ట్రంలో పరిపాలన, శాంతిభద్రతలను నడిపించే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డైరెక్టర్ జనరల్ ఆ ఫ్ పోలీసు (డీజీపీ)ని కూడా మార్చే అవకాశం ఉందని అధికారవర్గాలు, ప్రజాప్రతినిధుల్లోనూ చర్చ కొనసాగుతున్నది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న శాంతికుమారి, డీజీపీగా ఉన్న రవిగుప్తాలను మార్చే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. కొత్త ప్రభుత్వం గతంలోని సీఎస్, డీజీపీలను కొనసాగనిస్తారా.. అనేది కొంత అనుమానాస్పదమని అధికాకరవర్గాల్లో చర్చ సాగుతున్నది.

# కరెంటోళ్లకు షాక్

**కరెంటు సంస్థల ఆర్థిక స్థితిగతుల్ని దాచారు**
**కాంగ్రెస్ వస్తే సంక్షోభమని చెప్పే యత్నం**
**ప్రభాకర్‌రావు రాజీనామాను ఆమోదించొద్దు**
**నేడు ఆయన్ను పిలిచి విద్యుత్తుపై సమీక్షిద్దాం**
**అక్కర్లేని కొనుగోళ్ల లెక్కలు చెప్పిద్దాం**
**రాష్ట్ర ఆర్థికస్థితిపై శ్వేతపత్రం విడుదల చేద్దాం**
**సోనియా పుట్టినరోజున 2 గ్యారెంటీలు**
**రేపట్నుంచి అసెంబ్లీ.. ఎమ్మెల్యేల ప్రమాణాలు**
**రాష్ట్ర కొత్త మంత్రివర్గ సమావేశ నిర్ణయాలు**
**100 రోజుల్లో 6 గ్యారెంటీలు: శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై అధికారులు ప్రదర్శిస్తున్న దాపరికంపై ఆందోళన వ్యక్తం చేసింది. గురువారం నూతన సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం తొలి సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం నుంచి రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి తేవాలని నిర్ణయించారు. అదే రోజున రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల దాకా ఉచిత వైద్య పథకం కూడా అమల్లోకి రానుంది. అదే రోజు రెండో శాసనసభ తొలి సమావేశం ప్రారంభం కానుంది. సీనియర్ శాసన సభ్యుడిని గవర్నర్ ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేసిన అనంతరం కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం స్పీకర్‌ను ఎన్నుకుంటారు. తర్వాత గవర్నర్ ప్రసంగిస్తారు.

విద్యుత్ పరిస్థితిపై సీఎం సీరియస్

మంత్రివర్గ సమావేశంలో విద్యుత్ రంగ పరిస్థితిపై అధికారులతో వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలిసింది. విద్యుత్ రంగంపై సమగ్ర వివరాలు అందించని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. విద్యుత్ పరిస్థితి గందరగోళంగా ఉందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులను దాచిపెట్టడం, విద్యుత్ సంస్థలు ఏ మేరకు నష్టాల్లో ఉన్నాయి? ఆ నష్టాలకు కారణమేంటి? ఇవన్నీ బహిర్గత పరచకుండా వాస్తవాలు దాచి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మళ్లీ విద్యుత్ కోతలు, విద్యుత్ సంక్షోభం వచ్చిందని, ప్రభుత్వం దుష్ప్రచారం చేసే కుట్ర ఒకటి జరుగుతోందని మంత్రివర్గం అభిప్రాయపడింది. అందుకే, ఈ అంశంపై శుక్రవారం మరోసారి సమీక్షించాలని నిర్ణయించారు. సమగ్ర వివరాలతో సమావేశానికి రావాలని అధికారులను ఆదేశించారు. తొమ్మిదిన్నరేళ్లలో విద్యుత్ రంగం వాస్తవ స్థితిగతులను కేసీఆర్ అధికారంలో ఉండగా... పనిచేసిన అధికారుల నోటి నుంచే వాస్తవాలు చెప్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. విద్యుత్ సంస్థలు రూ.85 వేల కోట్ల అప్పుల్లో ఉన్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు.

అయితే ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు రాజీనామా చేశారని అధికారులు గుర్తు చేయగా... రాజీనామాను ఆమోదించరాదని, శుక్రవారం జరిగే భేటీకి ప్రభాకర్‌రావును, ఇతర సీఎండీలను రప్పించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి అవకాశాలున్నాయా? అని సీఎం అడిగినట్లు సమాచారం. 2014 నుంచి విద్యుత్‌కు సంబంధించిఅనేక తప్పులు జరిగాయని మంత్రివర్గం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం విద్యుత్ రంగంపై సమగ్ర సమీక్ష చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. విద్యుత్ సంస్థలు ఏ మేరకు నష్టాల్లో ఉన్నాయి? అవసరం లేకున్నా కట్టిన విద్యుత్ ప్లాంట్లు? అక్కర లేకున్నా చేసిన విద్యుత్ కొనుగోళ్లు? స్వల్ప, దీర్ఘకాలిక విద్యుత్ ఒప్పందాల్లో ఏ ధరకు కొన్నారు? పూర్వ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ఏ మేరకు బాకీ పడింది? వంటి వివరాలతో పాటు వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు కరెంట్ కొనసాగించడానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? 200 యూనిట్ల దాకా గృహ విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ అందించే నిర్ణయాన్ని అమలు చేయడానికి ఏ మేరకు ఆర్థికంగా భారం పడుతుందనే వంటి అంశాలతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఆరు గ్యారెంటీలపై కర్ణాటక వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రజాకాంక్షల మేరకే అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు సమగ్రంగా పని చేయకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని చెప్పారు.

## రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు

**ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే హరీశ్‌రావు సహా పలువురు ప్రముఖుల అభినందనలు**

**హైదరాబాద్, డిసెంబర్ 7 (అక్షరం న్యూస్)**

తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా పలువురు ప్రముఖులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్, నటుడు చిరంజీవి, ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి సామాజిక మాధ్యమాల్లో అభినందనలు తెలియజేశారు.అభినందనలు తెలిపినవారిలో టీఎన్జీవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ, తెలంగాణ గ్రూప్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల చంద్ర శేఖర్‌గౌడ్, హన్మంత్ నాయక్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరాందాస్ యాదగిరి తదితరులు ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికలకు.. ఓటర్ల జాబితా సవరణకు షెడ్యూల్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది.

పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, ఓటర్ల ఫోటోల మార్పునకు అవకాశం కల్పించారు. ఈ నెల 20 నుంచి 2024, జనవరి 5వ తేదీ వరకు అవకాశం కల్పించారు. 2024, జనవరి 6న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. జనవరి 8వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. 2024, జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

## తెలంగాణ ఆర్థికంపై శ్వేతపత్రమిస్తం

ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మొదటి విడతగా రెండు గ్యారెంటీలను అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ నెల 9వ తేదీన కాంగ్రెస్ నేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీలను అమలు చేయనునున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆయా శాఖల అధికారులతో చర్చించనున్నట్టు తెలిపారు. మహిళలు 9వ తేదీ నుంచి ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఎస్ శాంతికుమారి ప్రారంభిస్తారని తెలిపారు.

మంత్రులకు ఇంకా శాఖలు కేటాయించలే

గురువారం ప్రమాణం చేసిన మంత్రులకు శాఖలు కేటాయించారని వస్తున్న వార్తల్లో నిజం లేదని శ్రీధర్‌బాబు తెలిపారు. పార్టీ అధిష్ఠానంతో సంప్రదించిన తర్వాతే శాఖల కేటాయింపు ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తు సరఫరాను కొనసాగిస్తామని చెప్పారు. పదేండ్లలో ఉచిత విద్యుత్తు అమలు చేసిన తీరుపై అధికారులను వివరాలను కోరామని తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్తు శాఖపై సమీ క్ష నిర్వహిస్తారని చెప్పారు.

గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాపై క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయానికి సంబంధించి ఆర్థిక శాఖ నుంచి వివరాలు కోరామని, దీనిపై త్వరలో నిర్ణయం చెప్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వనరుల సేకరణపై వివరాలు వచ్చిన తర్వాత మిగతా గ్యారెంటీలపై ప్రకటన చేస్తామని తెలిపారు. 9న అసెంబ్లీ స మావేశం నిర్వహిస్తామని, సభ్యుల ప్రమాణ స్వీ కారం ఉంటుందని, అనంతరం స్పీకర్ ఎన్నిక జరుగుతుందని వెల్లడించారు. మిగతా మంత్రివర్గ కూర్పుపై హైకమాండ్‌తో చర్చించిన తర్వా త నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ తొలి సంతకం

హైదరాబాద్ : తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి.. రెండు దస్త్రాలపై సంతకాలు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీల దస్త్రంపైనే ఆయన తొలి సంతకం చేశారు. ఆ తర్వాత దివ్యాంగురాలు రజినీకి ఉద్యోగ నియామక ఉత్తర్వులపై రెండో సంతకం చేశారు రేవంత్.క ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి నేరుగా తాజ్ కృష్ణకు బయల్దేరారు. తాజ్ కృష్ణలో సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున్ ఖర్గేతో రేవంత్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం సచివాలయానికి రానున్నారు. సచివాలయం వద్ద రేవంత్‌కు స్వాగతం పలికేందుకు ఉద్యోగులు భారీ ఏర్పాట్లు చేశారు.



## ప్రకాష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 07/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధికి చొరవతో ప్రకాష్‌గౌడ్ పని చేసినందుకే నాల్గవ సారి గెలుపొందినట్లు గండిపేట్ మైనార్టీ అద్యక్షులు మహ్మద్ బషీర్ తెలిపారు. నాల్గవ సారి ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్ గెలుపొందడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీరాములు, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వీ ఇంచార్జి శ్రావణ్, సురేఖ, శివగంగా, సయ్యద్ అబ్దుల్ రహీమ్, కలీం, ఫయాజ్, నూర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్టియన్ సోదరులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 07/ అక్షరం న్యూస్ : ఫెడరేషన్ ఆఫ్ ఆల్ చర్చిస్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ సభ్యులు ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్పోరేషన్ రీజియన్‌లో కేటాయించిన క్రిస్టియన్ స్మశానవాటిక అభివృద్ధి పనులు చేపడుతామని, కమిటీ సభ్యుల మద్దతును ప్రకాష్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బ్రో జీవన్ కుమార్, బ్రో నరేందర్ బాబు, బ్రో శ్రీనివాస్ రావు, సిస్ ప్రమీలా కుమారిలు పాల్గొన్నారు. ఈ నెల 20 న జరగబోయే క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 07/ అక్షరం న్యూస్ : స్వామియే శరణం అయ్యప్పా శరణం శరణం అయ్యప్పా స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. గోపాల్ గురుస్వామి 18వ పడిపూజ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ శ్రీ శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పదునెట్టాంబడిని వెలిగించారు. పడిపూజ కార్యక్రమంలో అయ్యప్పల శరణు ఘోషలతో ఆ ప్రాంతం మారు మ్రోగిపోయింది. స్వాములు భజన, నృత్యాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప మాల దారికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్07 /అక్షరం న్యూస్:-మండల పరిధిలోకాంగ్రెస్ శ్రేణులు సంబరాలు. అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి టపాకాయలు పేల్చి స్వీట్లతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్,శివరాజు, శివ,వెంకటేష్,కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## పొంగులేటి పేరెత్తగానే కేరింతలు...

- మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవంలో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం...
- తెలంగాణ మూడో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ లో శ్రీనివాసరెడ్డికి చోటు....

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్ :/

తెలంగాణ మూడో శాసనసభ ముఖ్యమంత్రి మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే వేదిక కేరింతలతో హోరెత్తింది. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే ఎల్బీ స్టేడియం ఒక్కసారిగా కేరింతలతో దద్దరిల్లింది. గవర్నర్ తమిళిసై రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయించిన వెంటనే పొంగులేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం నేరుగా వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంకగాంధీలతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు పొంగులేటి అభివాదం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.



## ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వాస్తు మార్పు..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 7 /అక్షరం న్యూస్ :/

ఖమ్మం నియోజకవర్గం నుండి గెలుపొందిన ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు ప్రమాణ స్వీకారం చేస్తూ మరోవైపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం స్వాధీన పరుచుకున్నారు. మాజీ మంత్రి పువ్వాడ కార్యాలయం ఖాళీ చేసిన వెంటనే ఆ కార్యాలయం వాస్తు మార్పించారు. ఇప్పటికే నాలుగు సార్లు మంచిగా పని చేసిన తుమ్మల ఐదోసారి కూడా మంత్రిగా పదవి స్వీకరించటంతో ఖమ్మం నియోజకవర్గంలో ప్రాధాన్యత సంతరించుకుంది. అదేవిధంగా కార్యాలయం వాస్తు మార్పించి ప్రధాన ద్వారాన్ని ఈశాన్యం నుంచి గేటుని ముందుకు మార్చారు.




## దేశ ప్రజల సంరక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ డిసెంబర్7: దేశ ప్రజల సంరక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఫ్లాగ్ డేని పురస్కరించుకుని సైనుకులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ సైనికులు ఐడిఓసి ఐడివోసీలోని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1949 సంవత్సరం నుండి దేశాన్ని కాపాడేందుకు వీరమరణం పొందిన మరియు పోరాటాన్ని కొనసాగించిన అమరవీరులు మరియు విధి నిర్వహణలో సిబ్బంది ఉన్న గౌరవించటానికి డిసెంబర్ 7వ తేదీని దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని చెప్పారు. సైనికులు దేశం యొక్క గొప్ప ఆస్తులలో ఒకరని వారి సేవలకు సెల్యూట్ అన్నారు. సైనికులు దేశ సంరక్షకులని ప్రజలను కాపాడటానికి తమ ప్రాణాలను సైతం తృణప్రాయం చేస్తారని చెప్పారు. సైనికులు తమ జీవితంలో ఎన్నో త్యాగాలు చేశారని, మాతృభూమి సేవలో తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు మనం ఎప్పటికీ రుణపడి ఉండాలని చెప్పారు.

విధులు నిర్వహణలో త్యాగంలో కీలక పాత్ర పోషించిన వారి కుటుంబాల పట్ల కూడా మన అభిమానాన్ని చాటుకోవడం మన కర్తవ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పీఠంపై రేవంత్ రెడ్డి... కాంగ్రెస్ శ్రేణుల్లో సంబురాలు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 7 :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఏనుముల రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి ఆధ్వర్యంలో సాయంత్రం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపు కున్నారు,అనంతరం డీజే చప్పుల్ల నడుమ అండర్ పాస్ నుండి ఖిలా షాపూర్ క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి గౌడ్,కడారి శ్రీనివాస్, పేర్ని రవి, స్పందన్,రంగు రాజు, వీరస్వామి,రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ తో మా ప్రాణాలకు హాని కలుగుతుందని సెల్ టవర్ నిర్మాణం పనులను అడ్డుకున్న గ్రామస్తులు...



శంకరపట్నం/కరీంనగర్/డిసెంబర్ 07(అక్షరం న్యూస్)శంకరపట్నం మండలం,ఇప్పల పల్లె గ్రామంలోని గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల ఆవరణలోగల అంగన్వాడి కేంద్రం పక్కన సెల్ టవర్ నిర్మాణం కోసం పనులు చేపట్టగా వెంగళ మహేందర్,గడ్డం శ్రీనివాస్,గ్రామస్తులు,సెల్ టవర్ నిర్మాణం పనులను అడ్డుకొని మాట్లాడారు.గ్రామ సర్పంచ్ బైరి సంపత్,పాలకవర్గ సభ్యులు నిరంకుశంగా వ్యవహరిస్తూ గ్రామంలో ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి సమీపంలోనే చిన్నారులకు రేడియేషన్ కలిగే విధంగా సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని,గ్రామ ప్రజలను పట్టించుకోకుండ,గ్రామపంచాయతీ కార్యాలయం,ప్రాథమిక పాఠశాల ఆవరణలో,ఉన్న ఖాళీ స్థలములో,సెల్ ఫోన్ టవర్ ను నిర్మాణం చేయుటకు గ్రామపంచాయతీ అనుమతులను సర్పంచ్,పాలకవర్గ సభ్యులు ఇష్ట అనుసారంగా ఇస్తున్నారని,చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న పాలకవర్గ సభ్యులపై అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకొని గ్రామం నడివొడ్డున గ్రామపంచాయతీ ఆవరణలో సెల్ ఫోన్ టవర్ నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.సెల్ ఫోన్ టవర్ నిర్మాణం పనుల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్యాంజలని వివరణ కోరగా సెల్ టవర్ నిర్మాణం కోసం గ్రామపంచాయతీకి దరఖాస్తు చేసుకున్నారు అట్టి దరఖాస్తును పరిశీలిస్తున్నాం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామసభలో తీర్మానం చేసి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులను మంజూరు చేస్తామని పంచాయతీ కార్యదర్శి దివ్యాంజలి వివరణ ఇచ్చారు.

## అర్హత కలిగిన వారు మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించాలి డిప్యూటీ డెమో ఎం.డి.ఫైజ్ మోహియుద్దీన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ డిసెంబర్.07/ అక్షరం న్యూస్‌బీ అర్హత కలిగిన వారు మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించాలని డిప్యూటీ డెమో ఎం.డి.ఫైజ్ మోహియుద్దీన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ఆదేశానుసారం భద్రాచలంలోని పలు గవర్నమెంట్, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లను మరియు డయాగ్నస్టిక్స్ సెంటర్లను, క్లినిక్స్ ను తనిఖీ చేయడం జరిగినదని, రికార్డులు పరిశీలించడం జరిగినదని,తనిఖీల నివేదికను జిల్లా వైద్యాధికారిని డాక్టర్ జే.వి.ఎల్ శిరీష సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, జూనియర్ అసిస్టెంట్ సాంబశివరావు పాల్గొన్నారు.

## ఇంటి పక్కన వైన్స్ వల్ల తీవ్ర ఇబ్బందులు

- మందుబాబులతో భయం
- ఫిర్యాదు చేసిన పట్టించుకొని అధికారులు
- ఆవేదన వ్యక్తం చేసిన రచయిత వడ్డేపల్లి కృష్ణ

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -7 (అక్షరం న్యూస్):



తమ గృహ సముదాయం వద్ద వైన్స్ షాపును నిర్వహించడం వల్ల మా కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ రైటర్ వడ్డేపల్లి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ పక్కనే ఉన్న తన ఇంటి పక్క లక్ష్మీనరసింహ వైన్ షాప్ ఏర్పాటు చేశారని, దీనివల్ల ఇక్కడ ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో సదరు యజమాని స్పందించకపోవడంతో జిల్లా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. రాత్రి వేళలో ఇంటికి వెళ్లామంటే మందుబాబులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఏమైనా అంటే తమకే ఎదురు తిరుగుతున్నారని అన్నారు. ఒక రాష్ట్ర రచయితగా గుర్తింపు ఉన్న వ్యక్తిగా నాకే న్యాయం జరగకపోతే సామాన్యలకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు మహేష్, సరస్వతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు అరుదైన అవకాశం







- మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం.
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నీటిపారుదల శాఖ.
- తుమ్మలకు రోడ్డు భవనాలు...

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 7 / అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గురువారం ప్రకటించిన మంత్రి పదవులో ఖమ్మం జిల్లాకు అరుదైన అవకాశం లభించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఈ అరుదైన గౌరవం అవకాశం చరిత్రలో నిలిచిపోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఖమ్మం జిల్లా నుండి ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టారు. గురువారం మధ్యాహ్నం 1:30 గంటలకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో డిప్యూటీ సీఎం గా మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మంత్రులుగా పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. వీరితో రాష్ట్ర గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురికి మంత్రులుగా ఎంపిక కావటం విశేషం. అయితే ఈ మంత్రివర్గ విస్తరణలో గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉండి ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొండి చేయి చూపటం విశేషం. 2004వ సంవత్సరంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఖమ్మం జిల్లాకు రెండు మంత్రి పదవులు లభించాయి. అప్పట్లో కొత్తగూడెం నుంచి గెలుపొందిన వనమా వెంకటేశ్వరరావు పాలేరు నుంచి గెలుపొందిన చంద్రశేఖర్ లకు వైయస్సార్ మంత్రి పదవులు కేటాయించారు. అప్పుడు ఖమ్మం భద్రాది కొత్తగూడెం జిల్లాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నాయి. ప్రస్తుతం కేవలం ఒక్క ఖమ్మం జిల్లాకే మూడు మంత్రి పదవులు రావటం విశేషం. 1992 సంవత్సరం నుంచి 2004వ సంవత్సర మినహా మిగిలిన అన్ని ప్రభుత్వాల్లో ఉమ్మడి జిల్లాకు ఒక్క మంత్రి పదవి లభించింది.

మన జిల్లా నుంచి ఇప్పటివరకు శీలం సిద్ధారెడ్డి జలగం వెంగళరావు తుమ్మల నాగేశ్వరరావు జలగం ప్రసాదరావు కోనేరు నాగేశ్వరరావు రామిరెడ్డి వెంకటరెడ్డి చంద్రశేఖర్ వనమా వెంకటేశ్వరరావు పువ్వాడ అజయ్ కుమార్ మంత్రులుగా పనిచేశారు. వీరిలో 2004లో ఒకేసారి సంబాని చంద్రశేఖర్ వనమా వెంకటేశ్వరరావు మంత్రులుగా పని చేశారు. మిగిలినవారు ఆయా ప్రభుత్వాలలో ఒక్కొక్కరుగా మంత్రి పదవి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగడంతో పాటు 2009 నుంచి 2023 వరకు వరుసగా నాలుగు సార్లు మధిర ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్లు భట్టి విక్రమార్కకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పదవి లభించింది.

అనేక శబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక పాత్ర పోషిస్తూ ముగ్గురు ముఖ్యమంత్రిల వద్ద ఇప్పటివరకు మంత్రిగా పని చేసిన సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావుకు మరో సారి మంత్రి పదవి వరించింది. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పలు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ఆర్థికంగా కృషి చేయటంతో పాటు కెసిఆర్ రాజకీయంగా తీవ్రంగా వ్యతిరేకించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గంలో తీసుకున్నారు. కేవలం ఒక ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు లభించడంతో ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## " సింగరేణి ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ లా పనిచేయాలి"



- సింగరేణి సంస్థ కోసం జాతీయ సంఘాలు చేసిందేమీ లేదు"
- డిపెండెంట్ ఉద్యోగాల కల్పనలో కేసీఆర్ తీవ్ర కృషి
- కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతల్లో సింగరేణి సంస్థ, కార్మికులు ఉండదు
- సింగరేణి ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం దే గెలుపు ,గులాబీ జెండా ఎగిరేలా ఐకమత్యంగా పనిచేయాలి
- టీబీజీకేఎస్ గెలుపు సింగరేణికి అవసరం టిబి.జికె.ఎస్ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ తదితర నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.07/ అక్షరం టౌన్ బీ సింగరేణి ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం దే గెలుపు అని గులాబీ జెండా ఎగిరేలా ఐకమత్యంగా పనిచేయాలని టిబిజికెఎస్ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, ఏరియాల లోని ముఖ్య నాయకులు, యువ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది.

ఈ సమావేశంలో టిబిజికేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణి సంస్థ పురోగమనానికి టీబీజీకేఎస్ గెలుపు చాలా అవసరమని, సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, ప్రయోజనాల సాధనకు సంస్థను నిద్రపోనివ్వబోమని సింగరేణి అంటే సింహ గర్జన అని, అదే స్ఫూర్తితో పనిచేస్తూ సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బొగ్గు గని కార్మికులు ప్రధాన భూమిక పోషించారని, సింగరేణి కార్మికులకు ఉన్న పోరాట స్ఫూర్తి జాతీయ సంఘాలకు లేదని స్పష్టం చేశారు. గనుల్లో కార్మికులు చేస్తున్న కష్టం, చిందిస్తున్న చెమట తెలంగాణలో వెలుగులు నింపుతోందని, కాబట్టి ధైర్యంగా పోరాటం చేయాలని దిశానిర్దేశం చేశారు. అధికారం ఉన్నా లేకున్నా తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించామని, ఈ సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామనడంలో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

మ్యానిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తామని, అతిత్వరలో తమ సంఘం మ్యానిఫెస్టోను విడుదల చేస్తుందని ప్రకటించారు. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ వంటి జాతీయ సంఘాలు సింగరేణి హక్కులను ఏనాడూ కాపాడలేదని, భవిష్యత్తులోనూ సంఘాలను సింగరేణి ఎదుగుదల కోసం ఏమీ చేయలేవని విమర్శించారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉండగా ఒక్క సమ్మె కూడా చేసే అవసరం లేకుండా అన్ని పనులను సాధించి పెట్టామని తెలిపారు. సింగరేణి అంటే తమకు ప్రధాన్యత ఉందని, కానీ కాంగ్రెస్ ప్రాధాన్యతల్లో సింగరేణి, ఆ సంస్థ కార్మికులు లేరని తేల్చిచెప్పారు. ఏ అధికారం లేనప్పుడే తెలంగాణ సాధించామని, అలాంటిది కార్మికుల హక్కులు, ప్రయోజనాలు సాధించడానికి సింగరేణి సంస్థ యాజమన్యాన్ని నిద్రపోనివ్వబోమని స్పష్టం చేశారు. తమకు పోరాటాలు కొత్తకాదని, కార్మికుల హక్కులను సాధించే వరకు విశ్రమించబోమని, కార్మికుల పక్షాన ప్రతి నిత్యం నిలబడి ఉంటామని పునరుద్ఘాటించారు. సింగరేణి సంస్థలో దాదాపు 40 వేల ఉద్యోగులు ఉంటే 21 వేల వరకు యువకులు ఉన్నారని ప్రస్తావించారు. కాబట్టి సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు ప్రధాన్యత ఇస్తామని, యువతను సింగరేణిని నడపడంలో చోదక శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు. అన్ని కమిటీల్లోనూ యువతకు సరైన ప్రాధాన్యత ఇస్తామని, మహిళలకు కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కొంత మంది కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా, అధికారులు కుదరదని చెప్పినా సరే కేసీఆర్ నిబంధనలను సవరించి వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు చేపట్టారని వివరించారు. కార్మికులు ఆర్థికంగా ఎదగేలా చేయడమే కాకుండా ఆత్మగౌరవం ఇవ్వాలన్న ఆలోచనతో కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు.

సింగరేణి పనితీరును మెరుగుపర్చడానికి, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ చేసిన మంచిపనులను కార్మికుల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కేసీఆర్ చేసిన పనులను కార్మికులకు సరిగ్గా చెబితే టీబీజీకేఎస్ కు ఎదురుండదన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, జల్లి కిరణ్, ట్రెజరర్ గోపు కుమార్ స్వామి, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్,చెరిపల్లి నాగరాజు,ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్, క్రాంతి కుమార్, మురలీకృష్ణ, యువజన నాయకులు, నరసింహారావు, వినయ్, పొట్టి కిరణ్, దావూద్,వేణుగోపాల్, ఈశ్వర్, సల్మాన్ ఐదు ఏరియాలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- పంట నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /పాల్వంచ/ డిసెంబర్.07/ అక్షరం న్యూస్ : జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం వ్యవసాయ అధకారులను కోరారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న మిరప, పత్తి, వరి పొలాలను సీపీఐ ప్రతినిధి బృందం సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫోన్ ద్వారా వ్యవ సాయ అధికారులుకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిరప, పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన గిరిజన, గిరిజనేతర పేద రైతులు గుండె నిబ్బరం కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసి జరిగిన నష్టంపై సర్వే చేపట్టి తగు నివేదికని ప్రభుత్వానికి అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కోటి నాగేశ్వరరావు, జకరయ్య తదితులున్నారు.

## ఆధార్ అప్డేట్ తో ఇబ్బందులు పడుతున్న గ్యాస్ వినియోగదారులు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 7 :కేంద్రం గ్యాస్ వినియోగదారులను ఆధార్ అనుసంధానం కేవైసీ చేసుకో వాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలో గల భారత్ గ్యాస్ ఆఫీస్ వద్ద పలు గ్రామాలకు చెందిన గ్యాస్ వినియోగదారులు ఆధార్ అనుసంధానం కొరకు ఒక్కసారిగా బారులు తీరడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడ్డారు.దీనిపై గ్యాస్ యాజమాన్యాన్ని వివరణ కోరగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ వినియోగ దారులను ఆధార్ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని కోరడం జరిగిందని వారు తెలిపారు. ఎన్నికలు ఉండటంతో గ్రామాల్లోకి వెళ్లలేక పోయామని, దీనిపై గ్యాస్ వినియోగదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారన్నారు. గ్యాస్ ఆఫీస్ ఉద్యోగులు తేదీల వారీగా ఆయా గ్రామాలకే వచ్చి ఆధార్ అను సంధానం చేస్తారని వారు తెలిపారు.త్వరలో గ్రామాల వారీగా తేదీలను గ్రామ పంచాయతీ సర్పంచ్ల ద్వారా తెలియజేస్తామని వారు తెలిపారు.

## పొంగులేటి పేరెత్తగానే కేరింతలు...

- మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవంలో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం..
- తెలంగాణ మూడో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ లో శ్రీనివాసరెడ్డికి చోటు...




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ : తెలంగాణ మూడో శాసనసభ ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రిగా పొంగులేటి శ్రీనివా సరెడ్డి పేరెత్తగానే వేదిక కేరింతలతో హోరెత్తింది. హైదరాబాదు లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరెత్తగానే ఎల్బీ స్టేడియం ఒక్కసారిగా కేరింతలతో దద్దరిల్లింది. గవర్నర్ తమిళిసై రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేయించిన వెంటనే పొంగులేటి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం నేరుగా వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు పొంగులేటి అభివాదం చేసి...ఆశీర్వాదం తీసుకున్నారు.

# ఈ కేవైసీ కోసం బారులు తీరిన గ్యాస్ వినియోగదారులు

- నెమ్మదిగా ఈ కేవైసీ పూర్తి చేసుకోవచ్చు..
- గ్యాస్ ఏజెన్సీ డీలర్





హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 7 (అక్షరం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సిలిండర్ గ్యాస్ బండ వినియోగదారులకు రూ. 500కే సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ ప్రభుత్వం ఏర్పాటు పూర్తి కాకముందే భీమదేవరపల్లి మండలం లో భారత్ గ్యాస్ వినియోగదారులు అసలు విషయం తెలియక అప్పుడే సిలిండర్ బండ రూ. 500 కే ఇస్తున్నారని తప్పుడు ప్రచారం జరగడంతో గురువారం ఒక్కసారిగా మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గల శ్రీ విఘ్నేశ్వర భారత్ గ్యాస్ కేంద్రం వద్ద బారులు తీరి హడావుడి చేశారు. తద్వారా మండలంలోని చాలామంది వినియోగదారులు ఈ కేవైసీ పూర్తిచేసుకునేందుకు ఎగబడుతూ ఇబ్బందులు పడుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆదేశంతో...

భారత్ గ్యాస్ వినియోగదారులు ఆందోళన పడుతూ కార్యాలయం వద్ద బారులు తీరిన విషయం పై అక్షరం న్యూస్ ప్రతినిధి ద్వారా వివరణ కోరగా.. కేంద్ర ప్రభుత్వం భారత్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులందరూ ఆధార్ కార్డు, గ్యాస్ బుక్ తో ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఒక సర్క్యులర్ పది రోజుల క్రితం విడుదల చేశారని గ్యాస్ డీలర్ ఆలూరి రజిత తెలిపారు. ఈనెల మూడు వరకు ఎన్నికల కోడు అమలులో ఉన్న నేపథ్యంలో.. ఈ కేవైసీ పై పూర్తిస్థాయి అవగాహన కల్పించలేకపోయామని అయినప్పటికీ మా డిస్ట్రిబ్యూటర్ల ద్వారా వినియోగదారులకు కొంతమందికి గుర్తు చేశామని వివరించారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకానికి సంబంధం లేదు...

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఇచ్చే గ్యాస్ సిలిండర్ పథకానికి ఈకేవైసీ ఏమాత్రం సంబంధం లేదని.. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నెమ్మదిగా వినియోగదారులందరూ ఈ కేవైసీ పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. భీమదేవరపల్లి మండల పరిధిలో 16500 ల పైచిలుకు భారత్ గ్యాస్ వినియోగదారులు ఉన్నారని, ఇప్పటివరకు ఒకే మిషన్ ద్వారా సుమారు ఐదు వేల పై చిలుకు ఈకేవైసీ పూర్తి చేశామని డీలర్ పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం మండలం లో వ్యాప్తి కావడంతో ఒకేసారి పెద్ద మొత్తంలో వందలాది మంది ఈ కేవైసీ కోసం బారులు తీరారని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఎలాంటి గడువు లేదని, నెమ్మది నెమ్మదిగా ప్రజలు వచ్చి పూర్తి చేసుకోవచ్చని, ఈ కేవైసీ నమోదు పూర్తి అయిన తర్వాతనే గ్యాస్ సిలిండర్ బుకింగ్ ఆర్డర్ నమోదు చేయబడుతుందని తెలిపారు. ఇతర అపోహాలు ఎవరు నమ్మవద్దని వినియోదారులకు విజ్ఞప్తి చేశారు.

# సమాజంలో చిన్న పత్రికల పాత్ర ఎంతో కీలకం...!

- చిన్నపత్రికలలోనే ఎక్కువ సంఖ్యలో వార్తలు ప్రచురితం...
- పెద్ద పత్రికలకు కొమ్ముకాయడం సరైందికాదు.
- పెద్ద, చిన్న తేడా లేకుండా సమ ప్రాధాన్యత ఇవ్వాలి.
- చిన్న పత్రికలకు జెఎస్ఎస్ అండగా ఉంటుంది.
- జెఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఓడ్యాల వేణు.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 07 (అక్షరం న్యూస్):

చిన్న పత్రికలను చిన్న చూపు చూస్తూ పెద్ద పత్రికలకు రాజకీయ నాయకులు కొమ్ముకాయడం సరైంది కాదని జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వొడ్యాల వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెగించి కొట్లాడిన చిన్న పత్రికలను వేములవాడ పట్టణంలో కొంతమంది రాజకీయ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.

చిన్న పత్రికలకు అండగా నిలవాల్సిన రాజకీయ నాయకులు పెద్ద పత్రికలకు కొమ్ముకాస్తున్నారన్నారని,

సమాజంలో చిన్న పత్రికల పాత్ర ఎంతో కీలకమని, చిన్నపత్రికలలోనే ఎక్కువ సంఖ్యలో వార్తలు ప్రచురితమవుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎంతో శ్రమించి, అన్ని రంగాలకు చెందిన వార్తలను ప్రచురణ చేస్తున్న చిన్న పత్రికల పాత్రికేయులకు రాజకీయ నాయకులు అన్యాయం చేస్తున్నారని, చిన్న, పెద్ద తేడా లేకుండా పత్రికల సమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న పత్రికలకు అండగా జేఏస్ ఎస్ సంఘం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోని చిన్న, పెద్ద పత్రికలనే తేడా లేకుండా ప్రతి పత్రికకు న్యాయం చేకూర్చేలా చూడాలని కోరారు.

# సమగ్ర చట్టం కోసం పోరాడుతా..

- ఎంపీ నామ నాగేశ్వరరావు
- నేను రైతు బిడ్డనే.. నాకూ రైతన్నల కష్టాలు తెలుసు ...ఎంపీ నామ
- పార్లమెంట్ సాక్షిగా రైతు చట్టాలపై పోరాడా..

**ఎంపీ నామ**

- పార్లమెంట్ అఖిల పక్ష సమావేశం లోనూ ప్రస్తావించా...నామ
- న్యూఢిల్లీలో ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఖమ్మం నుంచి వెళ్లిన ప్రతినిధి బృందం మెమోరాండం..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ /: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తీసుకు వస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం నుంచి వెళ్లిన ప్రతినిధి బృందానికి స్పష్టం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నేతృత్వం లోని ప్రతినిధి బృందం గురువారం న్యూఢిల్లీలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావును కలిసి మెమోరాండం అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తాను రైతు బిడ్డనని, వ్యవసాయం కోసం రైతు, కూలీలు ఎంత కష్ట పడతారో తాను ఎంతో దగ్గరగా చూశానన్నారు. అప్పులు చేసి,తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకునే వారని అన్నారు. అందుకే పార్లమెంట్ లో ఎన్నో సార్లు రైతు వ్యతిరేక చట్టాలను , మోటార్లకు మీటర్లను అడ్డుకోవడం జరిగిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకైనా అన్నదాతల సమగ్ర వ్యవసాయ చట్టం కోసం చేయని పోరాటం లేదన్నారు. తాజాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు రోజు జరిగిన అఖిల పక్ష సమావేశం లో కూడా రైతు చట్టాల గురించి పార్లమెంటులో చర్చించాలని కేంద్రాన్ని కోరిన సంగతిని గుర్తు చేశారు.రైతుకు గిట్టుబాటు ధరకు సంబంధించిన చట్టం పై కూడా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చర్చించాలని కూడా తాను కోరినట్లు నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని. రోజుకు 600 రూపాయలు చొప్పున కూలి ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో 2,50,000 కోట్ల నిధులు కేటాయించాలని. ఉపాధి పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, దళిత గిరిజన పై జరుగుతున్న దాడులని నివారించాలని, దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని తదితర సమస్యలపై ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేయగా ఎంపీ నామ సానుకూలంగా స్పందించి, వారికి భరోసా ఇచ్చారు. ఎంపీ నామ ను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘంతో పాటు కెవిపిఎస్ నాయకులు మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు , నందిపాటి మనోహర్, సాగర్, కెవి రెడ్డి, తేలపోలు రాధాకృష్ణ, కే లక్ష్మణరావు, వేణు, బంధం శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్





ఖమ్మం/ వైరా డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క , మిగతా మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సభా వేదికపై టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ లోకేష్ యాదవ్ హాజరయ్యారు.

## సెప్టెంబర్ 20 న ఫిర్యాదు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు

- నాకే ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆవేదన చెందిన వడ్డెపెల్లి



రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్- 7 (అక్షరం న్యూస్):

గృహ సముదాయాల వద్ద వైన్ షాప్ ను నిర్వహిస్తున్న యజమాన్యం పై ఫిర్యాదు చేసిన సిరిసిల్లా జిల్లా అధికారులు స్పందించడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ రైటర్ వడ్డెపల్లి కృష్ణ అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ పక్కనే ఉన్న తన ఇంటి పక్క లక్ష్మినర్సింహ వైన్స్ షాప్ ఎర్పాటు చేశారని తెలిపారు. షాప్ ఎర్పాటు సమయంలోనే ఇక్కడ వైన్ షాప్ నిర్వహించ వద్దని, ఇక్కడ ఉన్న కుటుంబాలకు ఇబ్బందులు ఎదురౌతాయని తెలిపిన సదరు యజమాని స్పందించపోవడంతో జిల్లా లోని సంబంధిత అధికారులు పీర్యాదు చేసిన నేటి వరకు చర్యలు శూన్యమని తెలిపారు.నాలాంటి వారికే అధికారులు స్పందించడం లేదంటే, సామాన్యుల పరిస్థితి ఎలా ఉందోనని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా???? ఎప్పటిలాగే అడిగేవారు లేరని అలసత్వం ప్రదర్శిస్తారా వేచి చూడాలి..ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ సరస్వతి మహేష్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభినందించిన మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 7 (అక్షరంన్యూస్)


కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను గురువారం అభినందించారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కోరం అఖండ విజయం సాధించటంతో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బొమ్మిడి శ్రీను యాదవ్, చెన్ను వెంకటరమణ, బాలిని శ్రీశైలం, పల్లెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య

జఫర్ గడ్,డిసెంబర్07,అక్షరంన్యూస్ : తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ప్రకటన విడుదల చేస్తూతుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి.మిగ్‌జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఒకేసారి 18 సెంటి మీటర్లకు పైగా వర్షం కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్,మహబూబ్ నగర్ జిల్లాల్లో వరి,పత్తి,మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.అదే విధంగా టమాట,వంగ,బీర,బెండ తోటలు కూడా దెబ్బతిన్నాయి.చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదకు గురౌతున్నారు.కల్లాల్లో ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది.అదే విధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది.కోత దశలో ఉన్న వరి పంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.40,000లు చెల్లించాలిని కోరుతున్నాం. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 07 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి పొందిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ను గురువారం వేములవాడ ఎమ్మెల్యే ఆది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని ఎల్.బి స్టేడియంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళు ,నిధులు,నియమాలే ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆశించిన న్యాయం జరగలేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రంతో పాటు వేములవాడ నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి ఆయన సేవలను గుర్తించిన అధిష్ఠానం మంత్రిగా బాధ్యతలు అప్పగించినందుకు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్య పడొద్దు బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోలోజు కుమారస్వామి



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం/ అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించలేకపోయారని, అనేక వర్గాల ప్రజల నుంచి సానుభూతి వ్యక్తం అవుతుందని, పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి ఉంటే మరింత అభివృద్ధి జరిగేదని మెజార్టీ ప్రజలు అనుకుంటున్నారని, బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమారస్వామి తెలిపారు. గత 10 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండీ దాదాపు 9 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని,పరకాలకు రెవెన్యూ డివిజన్,100 పడకల హాస్పత్రి, డిగ్రీ కాలేజీ, 2 కొత్త మండలాలను,మంజూరు చేయించాడనిఅన్నారు. దేశంలోనే అతిపెద్ద కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు 1350 ఎకరాల భూమిని సేకరించడానికి ఎన్నో అవమానాలను ఓపికతో భరించి. భూమిని సాధించి ముందు తరాలకు గుర్తుండేలా చేశారన్నారు.

రాజకీయాల్లో గెలుపు,ఓటములు, సహజం,మనం గతంలో ఎన్నో ప్రభుత్వాలను చూసాం,మరెన్నో మార్పులను చూసాం,కొన్ని గ్రామాల్లో కొందరు, మేము గెలిచాం,మీ సంగతి చూస్తాం అని మాట్లాడు తున్నారు,కానీ మనం ఓపికతో ఉందాం, వాల్లు చేసే పనులను ప్రజలకు అర్ధం అయ్యేలా చేద్దాం,మన నాయకుడు మనకు ఎల్లప్పుడూ, అందుబాటులో, అండగా ఉంటాడు,ఎవరు అధైర్య పడవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను నమ్మించి గెలిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరే వరకు మనం ప్రజల మధ్య లో ఉండి ప్రజల పక్షాన పోరాడి,వారికి మనం ఏంటో అర్ధం అయ్యేలా చేసి రాబోయే అన్ని ఎన్నికల్లో మనమే గెలిచే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంత హుందాగా వ్యవహరించమో, ప్రతిపక్షంలో కూడా అంతకు రెట్టింపు హుందాతనం తో ప్రజలపక్షాన పోరాడుతామని అన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో లింక్డ్ఇన్ సర్వీసెస్ పై వర్క్‌షాప్

**పెద్దపల్లి,డిసెంబర్7(అక్షరం న్యూస్ :**

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో పేస్ ప్రిప్ సహకారంతో లింక్డ్ఇన్ సర్వీసెస్ పై గురువారం ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వచారు. ఈ కార్యక్రమాని కి ఆ సంస్థ ప్రతినిధి ఎం రోహిత్ కుమార్ పాల్గొని వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా అకాడమి డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ , ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణెశిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు లింక్డిన్ ప్రీమియం సబ్స్క్రిప్షన్ యాక్టివేషన్ పై అవగాహన కల్పించి తద్వారా విద్యార్థులు 25 వేలకు పైగా నూతన టెక్నాలజీలను, కోర్సులను నేర్చుకోవడం కోసం దోహదపడుతుందని తద్వారా విద్యార్థులు నూతన సాంకేతికతను పెంపొందించుకోవడం కోసం దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, డాటా అనలటిక్స్, డాటా సైన్స్, పైతాన్, జావా ఇలాంటి మరెన్నో కోర్సులు ఉచితంగా విద్యార్థులు నేర్చుకోవచ్చని తద్వారా విద్యార్థులు సులవుగా ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలుంటుందని రానున్న కాలంలో విద్యార్థులకు మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ , ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణెశిషన్, ఏఓ సురేష్, రాజిరెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ కౌశల్య, మధు శేఖర్, స్వాతి, కృష్ణయ్యతో పాటు ఇతర విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రిగా శ్రీధర్ బాబు ప్రమాణం

- **మంథనిలో పెద్ద ఎత్తున సంబరాలు**

మంథని,డిసెంబర్7(అక్షరం న్యూస్):

దుద్దిల్ల శ్రీధర్ బాబు అనే నేను రాష్ట్ర మంత్రిగా...-సోనియాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రిగా శ్రీధర్ బాబు ప్రమాణస్వీకారం చేసారు. మంత్రి ప్రమాణంతో నియోజకవర్గంలో సంబరాలు మిన్నంటాయి. ప్రజలు మిఠాయిలు పంచుకున్నారు. బాణాసంచా కాల్చి చిందులు వేశారు. ప్రమాణ కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుండి అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. మంథని నియోజకవర్గం నుండి 5వ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను గురువారం రాష్ట్ర మంత్రిగా గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తెలంగాణ ప్రభుత్వంలో తొలిసారిగా మంత్రిగా శ్రీధర్ బాబు కు అవకాశం దక్కింది. శ్రీధర్ బాబుతోపాటు మరో పదిమంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009లో అప్పటి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీధర్ బాబు రాజశేఖర్రెడ్డి మరణించిన తరువాత రోశయ్య మంత్రివర్గంలో, కిరన్ కుమార్రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో రాష్ట్రమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకరాం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలోకాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. 1969లో కాటారం మండలం ధన్వాడలో జన్మించారు. తల్లిదండ్రులు : దుద్దిళ్ల శ్రీపాదరావు, జయమ్మ,



భార్యపిల్లలు : శైలజా రామయ్యార్ (సీనియర్ ఐఏఎస్) ఇద్దరు పిల్లలుచదువు : న్యాయవాద విద్యలో ఉత్తీర్ణత ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాది రాజకీయ అరంగేట్రం : తండి దివంగత స్పీకర్ శ్రీపాదరావు హత్య అనంతరం రాజకీయ ప్రవేశం ఎమ్మెల్యేగా : 1999 తొలి సారిగా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వరుసగా 2004, 2009, 2018, 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో మంథనిలో ఓటమి చెందారు. 2018లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా విజయం, 2023లో 5వ సారి మంథని ఎమ్మెల్యేగా ఎన్నిక మళ్లీ మంత్రి పదవి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ గా శ్రీధర్ బాబు వ్యవహరించారు. శ్రీధర్ బాబు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందాలి

- **వికసిత్ భారత్ సంకల్పం యాత్ర లక్ష్యంపై వివరణ**
- **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్**

వి.జయవాడ,డిసెంబర్7అక్షరం న్యూస్):

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతో గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం గవర్నర్ అబ్దుల్ నజీర్.. పట్టణ ప్రాంత వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత గవర్నర్ అబ్దుల్ నజీర్... ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఈసీ) వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, జన ఔషధి సుగమ్ పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు 100 శాతం లబ్దిదారులకు చేర్చే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో పథకాలపై అవగాహన కల్పించి.. అర్హత ఉండి ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలను వర్తించేలా చేస్తున్నట్లు వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా వారికి కూడా పథకాలను చేరువచేసే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం అమలవుతోందన్నారు. మహిళా సారథ్యంలోని అభివృద్ధికి ప్రధానమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మహిళలు, స్వయం సహాయ సంఘాల మహిళలు వ్యవసాయరంగంలో సాంకేతికతను ఉపయోగించుకునే దిశగా ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి మహిళా కిసాన్ డ్రోన్ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. ఈ డ్రోన్లను ఉపయోగిం చేందుకు వీలుగా అవసరమైన శిక్షణ కూడా అందించనున్నట్లు వెల్లడించారు. వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలలోపు అమృతకాలంలో తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన పనులు భారత్‌ను, ప్రజలను ఉన్నత శిఖరాలకు చేర్చుతాయన్నారు. ప్రజల జీవన నాణ్యతను పెంచడంతో పాటు పట్టణాలు, గ్రామాల మధ్య అంతరాలను తొలగిస్తాయని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్.. ఐఈసీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. సమాజానికి విశేష సేవలందించిన వారిని సత్కరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశాన్ని కూడా ప్రదర్శించారు. ప్రభుత్వ విజయాలను తెలిపే వీడియోను కూడా ప్రదర్శించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యం అని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతంగా జరుగుతోందని.. గురువారం నుంచి రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో యాత్ర జరుగుతుందని గృహ నిర్మాణం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. పీఎం స్వానిధి, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం కిసాన్, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్




యోజన.. ఇలా 20 వరకు వివిధ పథకాల ప్రయోజనాలపై అవగాహన కల్పించి.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందాలనే లక్ష్యతో భారత ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అజయ్ జైన్ వివరించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధీ ముఖ్యం: కలెక్టర్ ఎస్.డిల్లీరావుదేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించడంతో పాటు సామాజికంగా అభివృద్ధి సాధించాలని.. అప్పుడే వికసిత్ భారత్ లక్ష్యం

నెరవేరుతుందని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 2047లోగా స్వయం సమృద్ధి సాధించి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదగాలనే లక్ష్యంతో భారత ప్రధానమంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా గొప్ప పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15న ప్రారంభమై జనవరి 26 వరకు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని.. గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా పట్టణ ప్రాంతాల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారునికీ పథకాలు, కార్యక్రమాల ఫలాలను చేరువచేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతంగా జరుగుతోందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కృషిచేస్తున్నాయని రాష్ట్ర ఎ÷-లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ప్రతి ఒక్క లబ్దిదారునికీ చేరాలనే గొప్ప లక్ష్యంతో భారత ప్రధానమంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారన్నారు. పేదరికాన్ని రూపుమాపి వారి అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర రంగాల్లో పలు పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అభ్యున్నతికి రెండు ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే ఎంత గొప్ప ఫలితాలు వస్తాయనేదానికి ఈ రోజు కార్యక్రమంలో ఆవిష్కృతమైన వివిధ పథకాల లబ్దిదారుల మనోగతమే నిదర్శనమని పేర్కొన్నారు. పథకాల ఫలాలు లబ్దిదారులకు మరింత చేరువకావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పథకాల అమలు: మేయర్ రాయన భాగ్యలక్ష్మిప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎం ఆవాస్ యోజన, రాష్ట్ర ప్రభుత్వ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ఒక్క విజయవాడకు సంబంధించి 36 వేల మందికి పైగా స్థలాలు అందించి.. ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. పీఎం స్వానిధి, జగనన్న తోడు, ముద్రా యోజన, రైతు భరోసా-పీఎం కిసాన్ తదితర పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి: జెడ్‌పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికదేశ సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని జెడ్‌పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్‌ను 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి అందరూ సహకరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికీ పథకాలు అందేలా చేయడంలో అందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

- కార్యక్రమంలో భాగంగా రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సైనికునిగా సేవలందించిన 98 ఏళ్ల నాగభూషణం, సేంద్రియ విధానాలతో వ్యవసాయ రంగానికి విశేష సేవలందిస్తూ స్ఫూర్తినిస్తున్న మైలవరం రైతు మధుసూదన్‌రెడ్డిలను గవర్నర్ అబ్దుల్ నజీర్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు.-

కార్యక్రమంలో భాగంగా ఉజ్వల యోజన ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్‌ను లబ్దిదారునికి అందజేశారు. ఆయుష్మాన్ భారత్, స్వానిధి కార్డులను కూడా లబ్దిదారులకు అందజేశారు.- పీఎంఈజీపీ, పీఎం స్వానిధి, పీఎం ఆవాస్ యోజన, జన్ ఆరోగ్య యోజన తదితర పథకాల లబ్దిదారులు తాము పొందిన ప్రయోజనాలను వివరించారు.



# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్

- **దళితుడికి అత్యున్నత స్థానం**
- **కేబినేట్‌లో ఇద్దరు దళితులకు చోటు**
- **ఇద్దరు మహిళలకు స్థానం**
- **సామాజిక సమతుల్యతను పాటించిన రేవంత్**

హైదరాబాద్,డిసెంబర్7(అక్షరం న్యూస్ :

తెలంగాణ శాసనసభ కొత్త స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నియమితు లయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయనను ఎంపిక చేసింది. ఇటీవలి ఎన్నికల్లో వికారాబాద్ నుంచి గెలుపొందిన గడ్డం ప్రసాద్ కుమార్ గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రులతో కేబినేట్ లో పని చేసిన అనుభవం.. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి.. ఇవి తెలంగాణ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ విశేషాలు. దళిత సామాజిక వర్గానికి చెందిన ఈయన రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో జన్మించారు. ఇంటర్ చదివారు. 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో ఆయన మంత్రిగా పనిచేశారు. 2012లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన వరుస ఓటములను చవిచూశారు. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ




సభ్యుడిగా నియమితులయ్యారు. ఇక తాజాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మంచి అనుభవం ఉండడంతో కాంగ్రెస్ ఆయనకు స్పీకర్ బాధ్యతలు అప్పగించింది. దీంతో తెలంగాణలో కొత్తగా ఏర్పడిని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేసినట్లు అయ్యింది. ఇప్పటికే ఇద్దరు మంత్రులుగా చేరారు. మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహలు దళివర్గాలకు చెందిన వారు. స్పీకర్ కూడా దళితులకు కేటాయించడంతో ఈ ప్రభుత్వంలో దళితులకు పెద్దపీట దక్కింది. ఇకపోతే కోయజాతికి చెందిన ధనసరి అనసూయ అలియాస్ సీతక్కను కూడా మంత్రివర్గంలోకి తీసుకోవడం విశేషం. సిఎం రేవంత్ రెడ్డితో సహా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు స్థానం దక్కింది. బిసిల్లో పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలకు స్థానం దక్కింది. బ్రాహ్మణవర్గం నుంచి శ్రీధర్ బాబుకు అవకాశం ఇచ్చారు. వెలమనుంచి జూపల్లి కృష్ణారావుకు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమమలకు అవకాశం వచ్చింది. అత్యధికంగా ఉమ్మడి ఖమ్మం నుంచి ముగ్గురికి ప్రాతినిధ్యం దక్కింది. ఆదిలాబాద్, నిజామాబాద్‌ల నుంచి ప్రాతినిధ్యం కల్పించలేదు. ఇద్దరు మహిళలకు చోటరావడం విశేషం.

# ముళ్లబాటలో సీతక్క ప్రయాణం

- **నక్సలైట్ నుంచి మంత్రిగా పయనం**
- **రాజకీయాల్లో ఎన్నో కష్టాలతో ప్రజాసేవ**
- **ప్రజాసేవలో ఆమను మించిన వారు లేరేమో**

ములుగు,డిసెంబర్7((అక్షరం న్యూస్

ధనసరి అనసూయ అలియాస్ సీతక్క గురించి తెలియని వారు ఉండరు. ఆదివాసీ కోయ జాతికి చెందిన ఈమె తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. ఆమె జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. తెలంగాణ రాజకీయాల్లో సీతక్కది ప్రత్యేక స్థానం. విద్యార్థి దశ నుంచే పోరాటం మొదలు పెట్టారు. ఆ తర్వాత దళంలో చేరి అన్నలతో కలిసి ప్రభుత్వం మీద పోరాటం చేశారు. అక్కడ మారిన సిద్దాంతాలు పొసగక బయటికి వచ్చారు. సాయుధ పోరాటాల కంటే ప్రజల్లో ఉండి పోరాడటమే మేలనుకుని జనజీవన ప్రవంతిలో కలిసిపోయారు. రాజకీయాల్లో చేరడానికి ముందు 15ఏళ్లకుపైగా మావోయిస్టుగా అజ్ఞాతవాసం గడిపిన మాజీ నక్సలైటు సీతక్క.. ఇప్పుడు తెలంగాణ మంత్రివర్గంలో చోటుదక్కించుకు న్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నక్సలైట్ జీవితం నుంచి లాయర్‌గా.. ఆపై ఎమ్మెల్యేగా... ఆ తర్వాత ప్రజాదరణ పొందిన నాయకురాలిగా గుర్తింపుతెచ్చుకున్న సీతక్క ఇప్పుడు.. కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగిరారు. ముళ్ల బాటలను దాటుకుండా.. ప్రజాసేవకు సరైన మార్గం ఎన్నుకుంటూ... ఉన్నత స్థాయికి చేరుకున్నారు. తుపాకీ తూట కంటే అంబేద్కర్ బాటలో పయనిస్తే ప్రజల బతుకుల్లో మార్పు తీసుకురావచ్చని భావించారు. గిరిజన మహిళలకు ఉపాధినిచ్చే ప్రభుత్వ సంస్థలో చేరి ఉద్యోగం చేసుకుంటూ సామజికసేవ వైపు పయనం సాగించారు సీతక్క. ఆపై రాజకీయాల్లోకి వచ్చారు. పాలిటిక్స్‌లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. తెలుగుదేశంలో చేరి ములుగు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. సొంత నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వచ్చారు. ప్రజల పక్షాన పోరాడారు. ఇటు రాజకీయాల్లో, అటు ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలా నక్సలైట్ జీవితం నుంచి.. ఇప్పుడు మంత్రిగా ఎదిగారు సీతక్క. ములుగు నియోజకవర్గంలో ఆమె ప్రజలకు ఎంతగా చేరువయ్యారో ఆమె చేసిన సేవలే నిదర్శనం. కరోనా కష్టకాలంలో ఆమె గరిజనులకు అండగా నిలిచారు. 1971, జూలై 9న.. వరంగల్ జిల్లా ములుగు మండలం జగ్గన్నగూడెంకి చెందిన సమ్మక్క-సమ్మయ్య దంపతులకు జన్మించారు సీతక్క. ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో చదువుకుంటున్న సమయంలోనే పోరాటంలోకి వెళ్లారు సీతక్క. గిరిజన వసతి గృహంలో సరిగా భోజనం పెట్టడం లేదని, బాలికలకు ప్రభుత్వం ఇస్తున్న పది రూపాయలను వసతి గృహ



అధికారులు ఇవ్వడం లేదని తోటి విద్యార్థులను కూడగట్టుకుని ధర్నా చేశారు.. అప్పుడు ఆమె వయస్సు 13ఏళ్లు. ఆమె పోరాటపటిమను గుర్తించిన పీపుల్స్ వార్ దళం సభ్యుల పిలుపుతో...14ఏళ్ల వయస్సులోనే అడవిబాట పట్టారు. 1988లో 10వ తరగతి చదువుతుండగానే నక్సల్స్ పార్టీలో చేరారు. మావోయిస్టుల్లో చేరినా చదువు వదల్లేదు సతీక్క. పోలీసుల అరెస్ట్ చేసినా... జైల్లో ఉంటూనే పదో తరగతిలో ఫెయిల్ అయిన స్జబెక్టులకు పరీక్షల రాసి పాస్ అయ్యారు. ఆ తర్వాత... ప్రేమించిన తన బావనే పెళ్లాడారు సీతక్క. రెండు నెలల కుమారుడిని వేరేవాళ్ల చేతుల్లో పెట్టి మళ్లీ అడవిబాట పట్టారు. జన నాట్య మండలి ద్వారా ఆదివాసీల సమస్యలపై పోరాటం చేశారు. 20ఏళ్ల పాటు నక్సలైట్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు సీతక్క. ఆ తర్వాత సీతక్క దంపతుల మధ్య విబేధాలు రావడం.. దళంలో మారిన సిద్దాంతాలు నచ్చక 1996లో బయటికి వచ్చేశారు సీతక్క. ఆ తరువాత ఐటిడీఏలో నెల జీతానికి పనిచేస్తూ చదువు కొనసాగించారు. ఎన్టీఆర్ పిలుపుతో జనజీవన ప్రవంతిలోకి వచ్చిన సీతక్క.. 2001లో లాయర్‌గా ప్రాక్టీస్ చేశారు. 2004లో ములుగు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2009లో తొలిసారిగా ములుగు నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో మళ్లీ ఓటమి చవిచూశారు. ఆ తర్వాత 2017లో టీడీపీ నుంచి కాంగ్రెస్ చేరారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి ములుగు నుంచి గెలుపొందారు సీతక్క. కరోనా సమయంలో అందరూ ఇళ్లకే పరిమితమైతే.. ప్రభుత్వ సహాయం లేకున్నా తన నియోజకవర్గంలోని గ్రామాలన్నీ తిరుగుతూ ఎంతో మందికి ఆహారం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ప్రజా నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలోని గోత్తి కోయ గిరిజనుల జీవన స్థితిగతులపై పరిశోధనలు చేసి డాక్టరేట్ కూడా పొందారు.

## రెయిన్‌బోలో రేపటి పౌరులు షో

రాజన్న సిరిసిల్ల,డిసెంబర్7(అక్షరం న్యూస్ :

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలలో గురువారం రోజున రేపటి పౌరులు షార్ట్ ఫిలిం విడుదల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, అతిథులుగా కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. పరుశు రాం ఇటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి అభిరుచి మేరకు సమాజంలో సామాజిక స్పృహను మేలుకొలిపేలా కుటుంబ విలువలను తెలియజేసేలా నూతన నటి నటులను ప్రోత్సహిస్తూ వారిలో సృజనాత్మకతను పెంపొందించేలా ఎంతో చక్కగా సందేశాత్మకంగా ఈ రేపటి పౌరులు లఘు చిత్రాన్ని చిత్రీకరించిన వారి దర్శకత్వ ప్రతిభకు మా అభినందనలు తెలియ జేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఈ చిత్రంలో నటించిన పిల్లలు ఎంతో చక్కగా నటించారని వారు భవిష్యత్తులో మంచి నటులుగా ఎదగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ లఘు చిత్రం ప్రదర్శనకు ముందు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు మంత్రిగా ఉన్న పదవీకాలంలో సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని సిరిసిల్ల ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరించిన విధానాన్ని ఎంతో చక్కగా చిత్రీకరించి సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియపరుస్తున్న పరశురామ్ కి మరొక్క మారు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఒకప్పుడు ఎండిపోయిన వాగు వంకలతో చెరువు చెలిమలతో, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సిరిసిల్ల ప్రాంతం అనేక రంగాలలో అభివృద్ధి చెంది నేడు సినిమా చిత్రీకరణ కూడా సిరిసిల్ల ప్రాంతంలో చేసుకునే విధంగా అన్ని హంగులతో సౌకర్యాలతో అభివృద్ధి చెందింది కాబట్టి ఈ ప్రాంతంలో మరిన్ని సినిమాల చిత్రీకరణలు జరగాలని ఈ ప్రాంత నటీనటులకు చిత్ర రంగానికి సంబంధించిన సాంకేతిక నిపుణులకు భవిష్యత్తులో చక్కటి అవకాశాలు లభించాలని మనస్ఫూర్తిగా ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గుగ్గిళ్ళ జగన్ గౌడ్, రెయిన్బో శ్రీనివాస్, బూర శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామల శ్రీనివాస్, వేముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి పార్లమెంటరీ సమావేశం

### మోడీకి ఘనంగా స్వాగతం పలికిన ఎంపిలు

న్యూఢిల్లీ,డిసెంబర్7అక్షరం న్యూస్ :

బీజేపీ పార్లమెంటరీ సమావేవానికి హాజరైన మోడీకి ఎంపిలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన సమావేశ మందిరానికి రాగానే పార్టీ ఎంపీలు 'మోదీ జీ కా స్వాగ్ హై' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలతో స్వాగతం పలికారు. దేశ వ్యాప్తంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 3 రాష్ట్రాల్లో బీజేపీ అధికారం కైవసం చేసుకుంది. ఈ ఉత్సాహంతో గురువారం ఢిల్లీలో బీజేపీ పార్లమెంటరీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ లలో ముఖ్యమంత్రుల ఎంపికపై ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీజేపీ తొలిసారిగా సమావేశం నిర్వహించింది. సభ 4వ రోజు ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని బాలయోగి ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. రాబోయే 5 ఏళ్లలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ని ఢీ కొట్టే సమర్థవంతమైన నేతని ముఖ్యమంత్రిగా ఆమోదించడం బీజేపీ ముందున్న కీలకమైన పని. 2024 లోక్ సభ ఎన్నికలకు సమాయత్తమవుతన్న కాంగ్రెస్ పార్టీకి 3 రాష్ట్రాల్లో ప్రతికూల ఫలితాలు రావడం కాస్తంత నిరాశకలిగించింది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది.

## సచివాలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు

### ఘనంగా స్వాగతం పలికిన అధికారులు

హైదరాబాద్,డిసెంబర్7(అక్షరం న్యూస్ :

తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్ర సచివాలయానికి చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రోటోకాల్ ప్రకారం కాన్వాయ్‌లో సెక్రటేరియట్‌కు వచ్చిన రేవంత్ కు సీఎస్ శాంతి కుమారి, డీజీపీ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అదే సమయంలో పోలీసులు రేవంత్ రెడ్డికి గౌరవ వందనం సమర్పించారు. లోనికి వెళ్లిన సీఎస్, డీజీపీతో సెక్రటేరియట్ లోనికి వెళ్లిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి ఛాంబర్ ఉన్న ఆరో అంతస్తుకు వెళ్లే ముందు పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. చాంబర్‌లోభార్యతో కలసి పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనం మధ్య తన సీటులో ఆసీనులయ్యారు. ఆ తర్వాత కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన 11 మంది మంత్రులు కూడా చేరుకున్నారు. మంత్రులుగా మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు వరుసగా ప్రమాణం చేశారు. వీరిలో డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేశారు. వీరందరితో కాసేపట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది.

## కొత్తమంత్రులంతా పాతవారే

- **వివిధ రంగాల్లో వారంతా నిష్ణాతులే** • **మంత్రుల జీవిత విశేషాలు**

హైదరాబాద్,డిసెంబర్7అక్షరం న్యూస్ :తెలంగాణలో కొత్త కేబినెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొలువుదీరింది. మంత్రివర్గంలో 11 మందికి చోటు కల్పించారు. పార్టీలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న నేతలకు ప్రాధాన్యత ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్, నల్గొండ నుంచి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖతో,సీతక్కలకు స్థానం దక్కింది. ఖమ్మం నుంచి తుమ్మల, పొంగులేటిలకు స్థానందక్కింది. ఇక వారి వివరాలు పరిశీలిస్తే ఇలా ఉన్నాయి. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో నుంచి నాల్గోసారి విజయం సాధించారు. ఖమ్మం జిల్లాలోని వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం. హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి పీజీ పూర్తి చేశారు. 2009లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో చీఫ్ విప్‌గా పని చేశారు. అంతకు ముందు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2011న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 2014లో మధిర నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో మధిర నుంచే మూడోసారి గెలుపొందారు. 2019 నుంచి సిఎల్‌పి లీడర్‌గా ఉన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు, జయమ్మ దంపతులకు 1969 మే 30న జన్మించారు. ఐఏఎస్ అధికారి శైలజ రామయ్యర్‌తో వివాహం జరిగింది. మంథని నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో పౌర సరఫరాలు, శాసన వ్యవహారాల మంత్రిగా పని చేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసించారు. 1998లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా కూడా పేరు నమోదు చేసుకున్నారు. తండ్రి శ్రీపాదరావు హత్యతో 1999లో రాజకీయాల్లో వచ్చారు శ్రీధర్‌బాబు. 1999 శాసనసభ ఎన్నికల్లో మంథని నుంచి మొదటి సారిగా గెలుపొందారు. 2004, 2018, 2023 మంథని నుంచి విజయం సాధించారు. 2004-2019 వరకు ప్రభుత్వ చీఫ్ విప్ కూడ ఉన్నారు. 2010-2014 వరకు కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్‌లో శాసనసభ వ్యవహారాల మంత్రిగా, 2009-10 వరకు ఉన్నత విద్య, ఎన్నారై వ్యవహారాల మంత్రిగా విధులు నిర్వహించారు. 2014లో మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ గా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో కేరీర్‌ను ప్రారంభించిన ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయాల్లోనూ కెప్టెన్‌గా ఉన్నారు. ఈసారి కూడా హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించి మంత్రిగా ప్రమాణం చేయనున్నారు. బీఎస్సీలో గ్రాడ్యుయేషన్ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి 1982 నుంచి 1991 వరకు ఐఏఎఫ్‌లో పని చేశారు. 1999, 2004లో కోదాడ నుంచి ఎమ్మెల్యే గెలుపొందారు. 2009, 2014, 2018, 2023లో హుజుర్‌నగర్ నుంచి విజయం సాధించారు. 2019లో హుజుర్ నగర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2019లో నల్గొండ ఎంపీగా గెలిచారు. 2015- 2021 వరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లో గృహనిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు. మిగ్ 21, మిగ్ 23ను ఫ్రంట్ లైన్ ÷టైర్ స్క్వాడ్రన్ గా ఉన్నారు. రాష్ట్రపతి భవన్‌లో భద్రత , ప్రోటోకాల్, పరిపాలన, రాష్ట్రపతి విదేశీ పర్యటనల కంట్రోలర్‌గా కూడా పని చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ 1967 మే 8న జన్మించారు. తల్లిదండ్రుల పేర్లు సత్తయ్య - మల్లమ్మ. 2000 ఏప్రిల్ 21న మంజులతో వివాహం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ, ఎల్‌ఎల్‌బి పూర్తి చేశారు. 2009లో కరీంనగర్ పార్లమెంట్ నుంచి తొలిసారిగా పోటీ చేసి విజయం సాధించారు. అత్యంత పిన్న వయస్సులో ఎంపీగా ఎన్నికైన నేతగా పొన్నం పేరు మీద రికార్డు ఉంది. విద్యార్థి ఉద్యమకారుడిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. 2022 డిసెంబర్ 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడుగా కూడా ఉన్నారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి విజయం సాధించి ఇప్పుడు మంత్రి అవుతున్నారు. కొండా సురేఖ తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న నేత. 1965 ఆగస్ట్ 19న జన్మించారు. 1995లో మండల పరిషత్‌కు ఎన్నికల్లో విజయం సాధించి సంచలనంగా మారారు. 1996లో పీసీసీ సభ్యురాలుగా పని చేశారు. 1999లో శాయంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2000లో ఏఐసీసీ సభ్యురాలిగా నియమితులయ్యారు. 2004లో శాయంపేట నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో పరకాల నుంచి అసెంబ్లీకి మూడోసారి ఎన్నికయ్యారు. 2009లో వైఎస్ కేబినెట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2011లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సురేఖ జగన్ వెంట నడిచారు. 2013లో వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్‌కు రాజీనామా, కాంగ్రెస్‌లో చేరారు. 2023లో వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా ఐదోసారి గెలుపొందారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో కీలకమైన నేతల్లో ఒకరు. 1963 మే 23న జన్మించిన ఈయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో విజయం సాధించారు.

# ఖనిలో ఘనంగా గోదావరి నది మహా హారతి..!



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:** ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం బుధవారం సాయంత్రం నుండి రాత్రి వరకు గోదావరి నది తీరాన వైభవోపేతం గా నిర్వహించారు.గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా హాజరైన పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యా రాణి,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీవాణీ మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం లో భాగమై మానవ మనుగడకు జీవనాధారమై సాక్షి భూతంగా నదులు వెలుగోందుతున్నాయని,వీటిని కాపాడుకోవల సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు. కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో దీపారాధన చేయడం గోదావరి నదికి హారతి ఇవ్వడం వలన ముక్కోటి దేవతల అనుగ్రహం ఈ ప్రాంత ప్రజలకు లభిస్తుందని పంచభూతాలలో ప్రధాన భూమిక పోషిస్తున్న నీరు మానవ శరీరంలో కూడా నిక్షిప్తమై అంతర్భాగంగా వెలుగొందుతున్న జల సంపదను పూజించడం హిందూ సంస్కృతిలో భాగంగా మన పూర్వీకులు మనకు కల్పించిన సనాతన ధర్మంలో భాగమేనని తెలిపారు.అందువలన నదుల పరిరక్షణ కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యతను ప్రతి పౌరుడు విధిగా పాటించాలని తెలియచేశారు. బుధవారం సాయంత్రం నుండి రాత్రి వరకు కొనసాగిన గోదావరి హారతి కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ బృందం వేదమంత్రోచ్చరణల మధ్య ముందుగా పరమశివుని పంచామృతాలతో ధూప దీప నైవేద్యం సమర్పించిన అనంతరం గోదావరి మాతకు మహిళలు పసుపు కుంకుమ గంధం గాజులు చీర సారె లను నదీమతల్లి ఒడిలోకి సమర్పించడం జరిగింది. అనంతరం మహిళల మంగళ హారతుల గీతాలపన వేదమంత్రోచ్ఛరణలు పటిస్తుండగా గోదావరి మాతకు కర్పూర హారతి ధూప హారతిని ఇవ్వడం జరిగింది.(ఈ కార్యక్రమంలో ఖ్యాతం వెంకటరమణ రాష్ట్ర కో కన్వీనర్ కందుల సంధ్యారాణి పాలకుర్తి జెడ్పిటిసి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీవాని,లెక్చరర్ మంథని శ్రీనివాస్,న్యాయవాది సీతకారి చంద్రశేఖర్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, గోదావరి హారతి ఉత్సవ సమితి ప్రతినిధులు గందె శ్రీ వీరేశం,తాటిబెల్లి వెంకన్న,తణుకు మంజుల,నగునూరు అంజలి,గజల్లి వెంకటేశ్వర్లు,గుండ మంజుల,భాగ్యలక్ష్మి పద్మ,మాజీ జెడ్పిటిసి రాజనర్సు సరోజన,జనసాధికార సమితి ప్రతినిధి పరికిపండ్ల రాము,రాజనరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**
**లయన్ పూదరి దత్తాగౌడ్**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 07 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్రవైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ప్రతి గురువారం అత్యాధునిక పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ లో వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహిస్తున్నామని అని అన్నారు వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తున్నామని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాలనుండి 478 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు ఈ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు




## ముఖ్యమంత్రి మంత్రులు ప్రమాణస్వీకారం సందర్భంగా
# కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 07 అక్షర న్యూస్:** ప్రగతి భవన్ గోడలు బద్దలు కొట్టి ప్రజా భవన్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏనుమల రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రిగా దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బాణసంచా కాల్చి మార్కెట్ కాంప్లెక్స్ లో స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది... అలాగే రాబోయే రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా తెలంగాణ ను అమరవీరుల ఆశయా స్ఫూర్తితో నడిపించాలని కోరుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నీరజ తులసిరామ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ ఐ ఎన్ టి యు సి అసంఘటిత జిల్లా సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, అసంఘటిత కార్మికుల మండల అధ్యక్షుడు ఉడత శంకర్, సెంటనరీ కాలనీ పట్టణ శాఖ అధ్యక్షులు కాటం సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, రామగిరి సోషల్ మీడియా సిద్ధ మురళీకృష్ణ, మంథని నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల్ అధ్యక్షుడు మోత్కూర్ నవీన్, తెలంగాణ ఉద్యమకారులు కళాధర్ రెడ్డి గ, నూనె రాజేశం ,బత్తుల శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధం రామనారాయణ, తాటి సతీష్, గాజుల భూమయ్య, గుగులోత్ ప్రవీణ్, మేకల మారుతి, పర్శవేణి సమ్మయ్య, మోత్కూరు సారయ్య, లక్ష్మణ్, బూస వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలిసారి మంత్రి పదవి రావడం హర్షనీయం

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 7 (అక్షరం న్యూస్):**

హుస్నాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కి తొలిసారిగా మంత్రి పదవి రావడం హర్షనీయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ అధిష్టానం మంత్రిగా బాధ్యతలు అప్పగించారని, దానిని పొన్నం సమర్థవంతంగా నిర్వర్తించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, పొందూరు ఎల్లయ్య, తాళ్లపల్లి ఐలయ్య, ఆకులూరి వెంకటరాజం, సుంచు రమేష్, గడిపె ప్రసాద్, జాల రవి, జగన్, అంజన్న తదితరులు ఉన్నారు.



## కొత్త భవనంలోకి మున్సిపల్ కార్యాలయం



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 7 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయమును అద్దె భవనం నుండి నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చారు. అద్దె భవనం ప్రజలకు అసౌకర్యంగా ఉండడం వలన ప్రగతినగర్ నుండి జండా చౌరస్తా వద్ద గల పాత మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలోకి మార్చారు. అవసరాల నిమిత్తం ఇకనుండి కొత్త భవనంలో ఉన్న మున్సిపల్ కార్యాలయానికి రావాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం తో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 07 అక్షరం న్యూస్:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పెద్దపల్లిలో గురువారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు అలాగే పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతకుంట విజయరమణారావును భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భూతగడ్డ సంపత్ బొడ్డుపల్లి శ్రీనివాస్ గంగుల వెంకటేశం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వినోద్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 7 అక్షరం న్యూస్:** పెద్దపల్లి శాసనసభ్యులుగా విజయం సాధించిన చింతకుంట విజయ రమణారావును గురువారం కలిసి అల్లం వినోద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్దపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఆదాయం 15.52 లక్షలు

-హుండీ ద్వారా 6.56 లక్షలు
-టెండర్ల ద్వారా 6.78 లక్షలు



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 7 (అక్షరం న్యూస్):** పెద్దపల్లి మండలం దేవుని పల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతీయ ఆదాయం 15 లక్షల 52 వేల 935 రూపాయల వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ముద్దసాని శంకర్ తెలిపారు. దేవాలయం ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలకు సంబంధించి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జాతర హుండీ ఆదాయం 6 లక్షల 56 వేల 501 రూపాయలు వచ్చిందని, వేలం ద్వారా 6 లక్షల 78,750 రూపాయలు టికెట్ ధర 2 లక్షల 17,684 రూపాయలు వచ్చిందని ఆయన వివరించారు. అలాగే 300 మిల్లీ గ్రాముల బంగారం 310 గ్రాముల వెండి భక్తుల కానుకల రూపంలో వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఆలయ జరిగిన బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికార బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొత్తకొండ జాతరలో హక్కులకు వేలం

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 7(అక్షరం న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ లో టెండర్ కు బహిరంగ వేలం నిర్వహించారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రుడి ఆలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జాతర నేపథ్యంలో గురువారం వేలం పాటలు జరిగాయి.తల నీలాలు సేకరణ హక్కుకు కొలిపాక కొమురయ్య రూ.15,000 ఎండు కొబ్బరి ముక్కలు బియ్యం, బట్టలు, చీరెలు సేకరణ హక్కులకు సాయి రూ.1,67,000, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు జోడుమంతల రమేష్ రూ .1,03,500 లకు, కోర మీసాలు, గుమ్మడికాయలు అమ్ముకొని హక్కు అనగం వెంకటేశ్వర్లు రూ.7,20,000 లకు హక్కు పొందారు. లోయెస్ట్ కొటేషన్ టెండర్లు విద్యుత్తు దీపాలంకరణకు రాజు రూ.1,18,000, తడకలు, పందిర్లు వేసేందుకు రెడ్డి సంపత్ రూ.30వేల కు తక్కువ కొటేషన్లు వేసి హక్కు పొందారు. కొబ్బరికాయలు, పుట్నాలు, పేలాలు అమ్ముకొను హక్కు, పార్కింగ్ తదితర వాటికి బహిరంగ వేలము పాటదారులు రానందున తిరిగి ఈనెల 15వ తేదీన వేలంపాట వాయిదా వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కిషన్ రావు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చందర్ను గుండెలకు హత్తుకున్న కేటీఆర్

- నేనున్నాను అని ధైర్యం ఇచ్చారు
- మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:** ఓటమితో గుండె భారంతో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హైదరాబాదులో మాజీ మంత్రి రాజన్న సిరిసిల్ల ఎమ్మెల్యే రామన్న దగ్గరకు వెళ్లి కలిశారు చందర్ ను కేటి రామన్న గుండెలకు హత్తుకుని నేను ఉన్నానని ధైర్యం చెప్పారు అని చందర్ అన్నారు.నా నియోజక వర్గం ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు జిల్లా నాయకులకు నేను ఏమైనా కాపడుకోగలుగుతాను,ఏమైనా చేయగలుగు తాను అనే విశ్వాసం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు.

## సాయి సేవా సమితి వద్ద స్ఫూర్తి గోదావరిఖని లయన్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ



**జ్యోతి నగర్ డిసెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఎఫ్ సి ఐ సాయి సేవా సమితి వద్ద గురువారం గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంధినేని గోపాల్ రావు తనయుడు లియో సూర్య తేజరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 200 మందికి అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంధినేని గోపాలరావు దంపతులు లయన్ జయ ప్రకాష్ చౌదా స్ఫూర్తి లైన్స్ క్లబ్ కార్యదర్శి బొల్లి రవికుమార్ కోశాధికారి కిరణ్ కుమార్ సీనియర్ లయన్ రమణారావు పాల్గొన్నారు

## ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టియుసిలో కొనసాగుతున్న చేరికలు

- సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి గెలుపే లక్ష్యం.
- సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:** గోదావరిఖని సూర్య నగర్ లోని జనక్ భవన్ జనక్ ప్రసాద్ నివాసం లో ఐ ఎన్ టి యు సి ఆర్ జి-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి సెంట్రల్ సెక్రెటరీ ఎట్టం కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఆర్జీ2 లోని ఆకుల రాజయ్య,చల్ల శ్రీనివాస్,ఓదేలు,బిల్లా శ్రీనివాసరెడ్డి లు ఐఎన్టియుసిలో చేరారు. వారికి ఐ.ఎన్.టి.సి సెక్రటరీ జనరల్ప్ర సాద్ యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి,ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం పాల్గొన్నారు.

## గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వం తెచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు

- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్గా ఎన్నికైన ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ అసెంబ్లీ సోషల్ మీడియా మెంబర్ గట్టెపల్లి మహేందర్.



**వికారాబాద్, డిసెంబర్ 07, అక్షరం :** వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ మిత్రులకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక కార్యకర్త అనునిత్యం నిరంతరం కాంగ్రెస్ రావాలి ప్రసాద్ కుమార్ గెలవాలి అని రాత్రనకా పగలనకా నిరంతరం ప్రజల్లోకి వెళుతూ ప్రజలను చైతన్య పరుస్తూ కష్టపడి ప్రసాద్ కుమార్ గెలుపుకు కృషి చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం సోషల్ మీడియా మేంబర్ గట్టెపల్లి మహేందర్. తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియా గాంధీ ఇచ్చినందుకు 1200 మంది విద్యార్థుల ప్రాణ త్యాగానికి విలువ ఉండాలి అంటే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చి సోనియామ్మ రుణం తీర్చుకున్నారని గట్టెపల్లి మహేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కుటుంబ పాలనను నియంత పాలనను తరిమికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడి తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చారని వికారాబాద్ అభివృద్ధి ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ తోనే అవుతుందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు కాంగ్రెస్ అధిష్టానం అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు .

# జాతీయ ఆరోగ్య మిషన్ కు ఎంపికైన జిల్లాలోని 10 హెల్త్ వెల్నెస్ సెంటర్లు

**- జాతీయ ఆరోగ్య మిషన్ కు ఎంపికైన హెల్త్ వెల్నెస్ సెంటర్లను సందర్శించిన డిఎం.హెచ్. ఓ డా : జే.వీ.ఎల్.శిరీష**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.07/అక్షరం న్యూస్:** జాతీయ ఆరోగ్య మిషన్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 10 హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఎంపికయ్యాయి. జాతీయ ఆరోగ్య మిషన్ యొక్క లక్ష్యం మారు మూల గ్రామాల్లో వైద్య సదుపాయాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది .జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.ఎ.క్యూ.ఎస్) యొక్క ప్రధాన లక్ష్యం శిశు మరణాల రేటు ను తగ్గించడం. కాన్పు సమయంలో జరిగే ప్రసూతి మరణాల రేటు తగ్గించడం , మలేరియా ,15 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో రక్తహీనతను నివారించి పోషకాహారం అందించడం ,సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్ రైట్స్, ఇన్పుట్లు, సపోర్ట్ సర్వీసెస్, క్లినికల్ కేర్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్ తదితర ఎనిమిది పరిమితులపై ఆధారపడి ఉంటాయి.






**మామిడిగూడెం, కూర్ణపల్లి పిహెచ్ సీలను పరిశీలించిన డిఎం.హెచ్.ఓ**

జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా మామిడిగూడెం, కూర్ణపల్లి పిహెచ్ సీలను పరిశీలించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష . ఈసందర్భంగా సత్యనారాయణ పురం పి.హెచ్.సి లో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశం అనంతరం మామిడిగూడెం, కూర్ణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, అదేవిధంగా నర్సాపురం నందు కంబాలపాడు, మరియు మారుతీ నగర్ హెల్త్ వెల్నెస్ కేంద్రాలను సందర్శించడం సందర్శించారు. ఈ సమావేశంలో డాక్టర్ చైతన్య పిఓ ఎం.సి.హెచ్, డాక్టర్ స్పందన పిఓ ఎన్. వి.బీడీ. సిపి, ఎం. దుర్గ డిపిఓ ,శృతి డి.క్యూ.ఏ.ఎమ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం

**- ములుకనూరులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 7 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ కు రాష్ట్ర క్యాబినెట్ లో చోటు కల్పించడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మంత్రివర్గంలో తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా నాయకులు గజ్జెల రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసారు.అనంతరం గజ్జెల రమేష్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా మంత్రి పదవి లభించిందని, ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం కు బిసి సంక్షేమ శాఖ కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. మంత్రి హోదాలో ఉన్న పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల అధ్యక్షులు చిదురాల స్వరూప, నాయకులు మాచర్ల సదానందం, బొల్లంపల్లి రాజు, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పచ్చునూరి కరుణాకర్, డబ్బా శంకర్, తాళ్లపల్లి సదానందం, ప్రభాకర్, దండ పెల్లి కమలాకర్,మ్యాక స్వామి, అంబాల రాజు, మాడుగుల చింటూ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చుక్క సింగరేణిలో పక్కా..






**- ఏఐటియుసి గెలుపు-కార్మిక వర్గం గెలుపు.**
**- ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ గేట్ మీటింగ్లో వక్తలు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:** సింగరేణి లో ఏడవ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో 'చుక్క'సింగరేణి లో పక్కా,ఏఐటీయూసీ గెలుపు కార్మిక వర్గం గెలుపు అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కార్మికులకు, ఉద్యోగులకు తమ సమస్యలను పరిష్కరించబడాలం టె,ఉద్యమాలు నిర్మించబడాలంటె డిసెంబర్ 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో చుక్క (నక్షత్రం) గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. గత పది సంవత్సరాలుగా సింగరేణి లో అధికార పార్టీ అండతో ఎన్నికైన టిబిజికేఎస్ అవినీతి,అరాచకానికి చిరునామాగా మారిందని వారు ఆరోపించారు. కార్మికులకు కనీసం మంచినీళ్లు కూడా అందించే విధంగా చేయలేకపోయిందని వారు విమర్శించారు. కేవలం సెంటిమెంట్ తో కాలం గడిపిందని వారు విమర్శించారు.రాజకీయ రంగం వేరు,కార్మిక రంగం వేరని వారన్నారు.అసలు సిసలు ట్రేడ్ యూనియన్ గా బాధ్యత గల సంఘంగా,పోరాటాల చరిత్ర కలిగిన యూనియన్ గా ఉన్నటువంటి ఏఐటియుసి ని ఏడవ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని వారు కోరారు.ఇంకా ఈ సమావేశం లో ఏఐటియుసి నాయకులు గండి ప్రసాద్,తాని రాజబాబు,ఆకునూరి శంకరయ్య,వొన్నాల లక్ష్మి నారాయణ,జే.దేవయ్య,బొల్లి శ్రీనివాస్,తాళ్ళపెల్లి లక్ష్మయ్య,బి. రామక్రిష్ణారెడ్డి,జనగామ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి హయాంలో జర్నలిస్టుల కల నెరవేరేనా...??

**- పదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురు చూస్తున్న జర్నలిస్టులు...**
**- స్వరాష్ట్రంలో నెరవేరని జర్నలిస్టుల కల...**

**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 7/అక్షరం న్యూస్:** స్వరాష్ట్రంలో స్వప్నం నెరవేరక.... బంగారు తెలంగాణలో భవితవ్యం కానరాక ఇళ్ల స్థలాల కోసం పదేళ్లుగా కళ్ళు కాయలు వేసుకుని ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కల రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నెరవేరుతుందా....? తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన జర్నలిస్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఇప్పుడైనా తమ కల నెరవేరుతుందా అని తెలంగాణ గడ్డపై కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ సర్కారుపై జర్నలిస్టులు ఆశగా ఎదురు చూస్తున్నారు.జర్నలిస్టులు... ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన జర్నలిస్టుల బతుకులు స్వరాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్యమయ్యాయని చెప్పాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులు అంటే ఒక గౌరవం ఒక విలువ ఉండేది.జర్నలిస్టుల అభిప్రాయాలను గౌరవిస్తూనే వారు వార్తల రూపంలో వేలెత్తి చూపే అంశాలను పరిగణలోకి తీసుకునేవారు గత పాలకులు,జర్నలిస్టులు నోరు తెరిచి ఇది మా సమస్య అని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఉండేది కాదు. ఒకవేళ నోరు తెరిచి అడిగితే ఆలస్యంగానైనా సరే వారి సమస్యలను పరిష్కరించే వారు గత పాలకులు.కానీ స్వరాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు పూర్తిగా మారిపోయాయి.ఎంతలా మారిపోయాయి అంటే జర్నలిస్టుల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో ఉద్యమానికి ఊపిరిలూదారు తెలంగాణ జర్నలిస్టులు,గల్లీలో మొదలైన ఉద్యమాన్ని ఢిల్లీ దాకా చాటింది జర్నలిస్టులే.తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటడంతో పాటు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసేలా చేశారు జర్నలిస్టులు.అయితే ఇందుకు కారణం లేకపోలేదు.ఉమ్మడి రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో న్యాయం జరగడం లేదు.కనీసం సొంత రాష్ట్రం ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని ఆశించారు.తెలంగాణ జర్నలిస్టులు.ఈ కారణంగానే జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు... ఉద్యమానికి ఊపిరులూది ప్రపంచానికి చాటారు.... ఫలితంగా 2013 లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కోట్లాదిమంది తెలంగాణ ప్రజానీకంతో పాటు జర్నలిస్థులు ఎంతో సంబరపడ్డారు.కానీ అనుభవం అయితే తప్ప అన్నట్లుగా స్వరాష్ట్రం ఏర్పాటయ్యా క జర్నలిస్టులకు తత్వం బోధపడలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పాలకులు అవలంబించిన నియంతృత్వ పోకడలతో జర్నలిస్టుల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది.తూతూ మంత్రంగా ప్రభుత్వం మంజూరు చేసిన హెల్త్ కార్డులు పనిచేయక.... ఇళ్ల స్థలాల సమస్య నెరవేరక ఆర్థిక సమస్యలతో అర్ధాకలితో తనువు చాలించిన జర్నలిస్టులు కోకొల్లలు...



**- కరోనా వేళ ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన జర్నలిస్టులు...**

ప్రపంచవ్యాప్తంగా కరోనా కల్లోలం సృష్టిస్తున్న వేళ వైద్యులు,పోలీసులతో సమానంగా జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించారు.ఫలితం తెలంగాణలో కరోనా కాటుకు గురై వైద్యం చేయించుకునేందుకు సరైన ఆర్థిక స్తోమత లేక అసువులు బాసిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు.కానీ కరోనా కాటుకు బలై పోయిన ఏ ఒక్క జర్నలిస్టు కుటుంబాలను బంగారు తెలంగాణ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు.ఇదిలా ఉండగా ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే సాంప్రదాయం ఉండేది."కానీ స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లారు పాలకులు.దీంతో గడిచిన 10 ఏళ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాలతో పాటు హెల్త్ కార్డుల సమస్య పరిష్కారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.ఈ తరుణంలో మార్పుకు సంకేతంగా తెలంగాణ ప్రజలు బంగారు తెలంగాణ పాలకులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు.ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు కాబోతున్న కాంగ్రెస్ సర్కార్ పై తెలంగాణ జర్నలిస్టులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తారని అందరూ ఆశాభావంతో ఉన్నారు.సో... ఇప్పటికైనా తెలంగాణ జర్నలిస్టుల స్వప్నం సాకారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే...?

